మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక
అమరావతి
ఎన్టీఆర్ | పల్నాడు | కృష్ణ
గుంటూరు | బాపట్ల | ప్రకాశం
గురువారం 28 మే 2026 పేజీలు 16

## మహిళా సాధికారతకు మరో అడుగు..

# రిజర్వేషన్!



- 2029 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మహిళలకు 33% సీట్లు
- ఇది మా సంకల్పం... మా బాధ్యత...మా కమిట్ మెంట్
- మహానాడులో చారిత్రాత్మక తీర్మానాన్ని ప్రవేశపెట్టిన యువనేత నారా లోకేష్
- టైమ్, డేట్ ఫిక్స్ చేయండి... అభివృద్ధి, సంక్షేమంపై చర్చకు నేను రెడీ
- ఆఫ్‌లైన్ అయినా, హైబ్రిడ్ మోడల్ అయినా టీమ్ 11 కి బ్యాటింగ్ తప్పదు
- బాబాయిని గొడ్డలితో చంపింది నిజం కాదా... అందుకే మీది గొడ్డలి పార్టీ
- సైకో...నీది టెన్త్ క్లాస్ పేపర్ కొట్టేసిన చరిత్ర... నాది స్టాన్‌ఫోర్డ్ హిస్టరీ

తెలుగుదేశం పార్టీ మరో సిక్సర్ కొట్టింది. ఇప్పటికే సూపర్ సిక్స్‌తో రాష్ట్ర ప్రజలను సంతృప్తి పరుస్తున్న టిడిపి మహానాడు వేదికగా మహిళా శక్తి లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ వర్కింగ్ అధ్యక్షులు నారా లోకేష్ సరికొత్త సాంప్రదాయానికి తెర తీశారు. పార్లమెంట్లో మహిళా బిల్లు పాస్ అయినా కాకపోయినా తమ పార్టీ వచ్చే ఎన్నికల్లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తామని స్పష్టం చేయడంతో మహిళల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. తమకు సాటి ఎవరు రారని, జగన్మోహన్ రెడ్డి ఈ దెబ్బతో తోక ముడవడం ఖాయమని లోకేష్ వ్యాఖ్యానించడం మరింత సంచలనంగా మారింది. మహిళా సాధికారతకు టిడిపి పెద్దపీట వేస్తుందని లోకేష్ అన్నారు. ఈ నేపథ్యంలో అభివృద్ధిపై ఎక్కడికైనా చర్చకు సిద్ధమని ప్రకటించారు. తెలుగుదేశం పార్టీకి పండగల భావిస్తున్న మహానాడు అనేక తీర్మానాలు ప్రవేశపెట్టనున్నారు.

**మనసులో మాట, అమరావతి బ్యూరో:**

పార్లమెంట్ లో మహిళా బిల్లు పెడితే ప్రతిపక్షాలు అడ్డుకున్నాయి... మన స్త్రీశక్తికి మరింత బలం ఇవ్వాలని చూస్తే దానికి ప్రతిపక్షాలు అడ్డుపడ్డాయి. ఇప్పుడు ఒక ప్రతిపాదన చేస్తున్నాను. పార్లమెంట్ లో బిల్ పాస్ అయినా, అవ్వకపోయినా మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి... వచ్చే ఎన్నికల్లో 33% సీట్లు మహిళలకు ఇవ్వాలి... ఈ పవిత్ర మహానాడు వేదిక నుండి తాను ఈ ప్రతిపాదన చేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, యువనేత నారా లోకేష్ ప్రకటించారు. యువనేత లోకేష్ ప్రవేశ పెట్టిన ఈ చారిత్మాత్మక తీర్మానంతో మహానాడు వేదిక మారుమోగింది. మహానాడు ప్రారంభం సందర్భంగా యువనేత లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో 2029 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మహిళలకు 33% సీట్లను కేటాయించాలి. ఇది కేవలం ఒక నినాదంగా కాదు.. భారతదేశ భవిష్యత్తు పట్ల ఒక నిబద్ధతగా ఉండాలి. మాకు మరింత మంది మహిళా చట్టసభ సభ్యులు కావాలి... మరింత మంది మహిళా నాయకులు కావాలి... మరింత మంది మహిళా విధాన నిర్ణేతలు కావాలి. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తును మహిళలు భుజం భుజం కలిపి నడిపిస్తారు. ఇది మా సంకల్పం...ఇది మా బాధ్యత...ఇది మా కమిట్ మెంట్ అని అన్నారు.









# మహిళా సాధికారతకు మరో అడుగు.. రిజర్వేషన్!

(మొదటి పేజీ తరువాయి)

**టిడిపి మహిళా సాధికారతను విశ్వసిస్తోంది**

భారత రాజకీయాల తదుపరి శకం మహిళా నాయకత్వానిదే కావాలని నేను గట్టిగా నమ్ముతున్నాను. మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకురావడం ద్వారా ఎన్డీయే ఒక చారిత్రాత్మక అడుగు వేసింది. మా దృక్పథం స్పష్టం —— మహిళలు కేవలం లబ్ధిదారులుగా మాత్రమే మిగిలిపోకూడదు... మహిళలు నిర్ణయాలు తీసుకునేవారుగా మారాలి. దురదృష్టవశాత్తు, ప్రతిపక్ష పార్టీలు ఈ బిల్లును తిరస్కరించి, మహిళా సాధికారతకు అడ్డంకులు సృష్టించడానికి ప్రయత్నించాయి. ఎన్నికల సమయంలో చాలా పార్టీలు మహిళా సాధికారత గురించి మాట్లాడతాయి... కానీ ఎన్నికల తర్వాత మహిళలను మర్చిపోతాయి. కానీ తెలుగుదేశం పార్టీ సూత్రప్రాయంగా, ఆచరణలో మహిళా సాధికారతను విశ్వసిస్తోంది. ఇతరులు మద్దతిచ్చినా, మద్దతు ఇవ్వకపోయినా... పార్లమెంట్ అమలు చేసినా చేయకపోయినా... మనం ముందుండి నడిపించాలని నేను ప్రతిపాదిస్తున్నాను. భూమి కంటే ఎక్కువ భారం మోసేది మహిళ. కొంతమంది మహిళలను అవమానపరిచేలా మాటలు మాట్లాడతారు. గాజులు తొడుక్కున్నావా, చీర కట్టుకున్నావా, అమ్మాయిలా ఏడవొద్దు అంటూ మహిళలను తక్కువచేసి మాట్లాడతారు

**హైబ్రిడ్ అయినా టీమ్ -11 కి బ్యాటింగ్ తప్పదు**

ఆఫ్‌లైన్ అయినా, ఆన్‌లైన్ అయినా, హైబ్రిడ్ అయినా మహానాడు మాస్ జాతర సూపర్ హిట్. పసుపు పండుగ మహానాడు. ప్రతి కార్యకర్త కాలర్ ఎగరేసి —— నేను తెలుగు వాడినీ... నాది తెలుగుదేశం పార్టీ అని చెప్పుకునే వేదిక మహానాడు. నేషన్ ఫస్ట్ తెలుగుదేశం పార్టీ విధానం. మన దేశం మన బాధ్యత. ప్రధాని మోదీ గారు ఇచ్చిన దిశ మనం ఫాలో అవుతున్నాం. నెల్లూరులో భారీగా మహానాడు నిర్వహించాలనుకున్నాం. ప్రత్యేక పరిస్థితుల్లో హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహిస్తున్నాం. మనమే హైబ్రిడ్ మోడల్ అనగానే టీమ్ 11 సంబరాలు చేసుకున్నారంటా. ఆఫ్‌లైన్ అయినా, హైబ్రిడ్ మోడల్ అయినా టీమ్ 11 కి బ్యాటింగ్ తప్పదు.

**లెజెండ్... అన్న ఎన్టీఆర్!**

విశ్వవిఖ్యాత నట సార్వభౌమ శ్రీ నందమూరి తారక రామారావు గారు దేశానికి లెజెండ్. తెలుగు వారి ఆత్మ గౌరవం, తెలుగు వారి పౌరుషం ఎన్టీఆర్. సినిమాల్లో కానీ, రాజకీయాల్లో కానీ ఆయన ట్రెండ్ ఫాలో అవ్వలేదు.. ట్రెండ్ సెట్ చేశారు. ఆయన రికార్డులు బద్దలు కొట్టడం ఎవరివల్లా సాధ్యం కాదు. దేశానికి సంక్షేమం, అభివృద్ధి పరిచయం చేసింది ఎన్టీఆర్. సమాజమే దేవాలయం ... ప్రజలే దేవుళ్లని చెప్పిన మాట మన సిద్ధాంతం. 2 రూపాయలకు కిలో బియ్యం, పెన్షన్, ₹50/ హార్స్ పవర్ విద్యుత్, జనతా వస్త్రాలు, పక్కా ఇళ్ళు, గురుకుల పాఠశాలలు, మధ్యాహ్న భోజన పథకం, పటేల్‌పట్వారీ విధానం రద్దు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పరిశ్రమల ఏర్పాటు, రోడ్ల నిర్మాణం, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు వంటివి ప్రవేశపెట్టింది ఎన్టీఆర్. స్త్రీశక్తిని మొదట గుర్తించింది, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చింది, మహిళల కోసం ప్రత్యేకంగా పద్మావతి యూనివర్సిటీ పెట్టింది, మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇచ్చింది అన్న ఎన్టీఆర్.

**సిబిఎన్ పేరు చెబితే ప్రపంచవ్యాప్తంగా గౌరవం**

ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా మూడు అక్షరాలు చెబితే గౌరవం దక్కుతుంది. ఆ మూడు అక్షరాల బ్రాండ్ సిబిఎన్... ఈ సౌండ్ తాడేపల్లి ప్యాలస్‌కు వినపడాలి.. టీమ్ 11 టీవీలో మహానాడు చూస్తుంది. ఒక్కరితో అయితే పోటీ పడగలం.. కానీ ఆయనలో 25 ఏళ్ళ కుర్రాళ్లు ముగ్గురు ఉన్నారు. ఆయన జెట్ స్పీడ్‌లో వెళ్తుంటారు. ఆయన స్పీడ్ అందుకోవడానికి మనం కష్టపడుతున్నాం. అప్పుడు కియా... ఇప్పుడు ఫైటర్ జెట్స్. అప్పుడు ఐటీ.. ఇప్పుడు ఏఐ. అప్పుడు హైటెక్ సిటీ.. ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీ. అప్పుడు సైబరాబాద్... ఇప్పుడు అమరావతి. భవిష్యత్తును ముందుగానే చూసే విజనరీ మా లీడర్ సిబిఎన్. స్త్రీశక్తిని మహాశక్తిగా మార్చింది మన సిబిఎన్. మహిళలకు విద్య, ఉద్యోగాల్లో 33% రిజర్వేషన్లు ఇచ్చింది మన సిబిఎన్. డ్వాక్రా ద్వారా మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చింది మన సిబిఎన్. తన తల్లి పడిన కష్టం మరే తల్లి పడకూడదని దీపం పథకం ప్రవేశపెట్టింది, మహిళలను బస్ కండక్టర్స్ చేసింది

**టిడిపిలో కార్యకర్తే అధినేత**

తెలుగుదేశంలో కార్యకర్తే అధినేత. 2019 నుంచి 2024 వరకు పసుపు సైన్యం చేసిన పోరాటం ఒక చరిత్ర. మెడపై కత్తి పెట్టి వారి నాయకుడు పేరు చెప్పమంటే "జై చంద్రబాబు, జై టిడిపి" అని ప్రాణాలు వదిలారు తోట చంద్రయ్య. నామినేషన్ పత్రాలు లాక్కొని, దాడి చేస్తే తొడకొట్టి మీసం మెలేశాడు అంజిరెడ్డి తాత. వైసిపి రౌడీల దాడిలో రక్తం కారుతున్నా చివరి ఓటు పడేవరకు పోలింగ్ బూత్‌లో కూర్చున్నారు మంజుల గారు. వైసిపి గూండాల దాడిలో కన్నుపోయినా ఎత్తిన పసుపు జెండా దించకుండా పోరాడారు చెన్నుపాటి గాంధీ. వీరంతా మనకు స్ఫూర్తి. మన అధినేతను 53 రోజులు అక్రమంగా అరెస్ట్ చేస్తే ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారంతా రోడ్లపైకి వచ్చారు. అది మన క్రెడిబిలిటీ. కేసులకు వెనకడుగు వేయలేదు, అరెస్టులకు భయపడలేదు. అవతల వైపు ఎవరున్నా మన డైలాగే ఒకటే... తగ్గేదే లే. మనం కొట్టిన దెబ్బకి వై నాట్ 175 కాస్తా టీమ్ 11 అయ్యింది.

**రికార్డులు బద్దలుకొట్టాం**

2024 ఎన్నికల్లో రికార్డులు బద్దలుకొట్టాం. 94% స్ట్రైక్ రేట్...164 సీట్లు. ప్రజాస్వామ్యం గెలిచిన రోజు... ప్రజా ప్రభుత్వాన్ని పెద్దఎత్తున ప్రజలు ఆశీర్వదించారు. అన్ని రికార్డులు బద్దలుకొట్టాం. శ్రీకాకుళంలో 10కి పది, విజయనగరంలో 9కి 9, తూర్పు గోదావరిలో 19కి 19, పశ్చిమ గోదావరిలో 15కి 15, కృష్ణాలో 16కి 16, గుంటూరులో 17కి 17, నెల్లూరులో 10కి 10, అనంతపురంలో 14కి 14.. మొత్తం 8 ఉమ్మడి జిల్లాల్లో క్లీన్ స్వీప్. కడపలో కూడా 10కి 7 గెలిచాం. ప్రభుత్వం సూపర్ హిట్... సైకో టీమ్ 11. ప్రజాప్రభుత్వం సుపరిపాలన అందిస్తోంది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, ఎవరూ ఇవ్వని సంక్షేమ కార్యక్రమాలు మనం అమలు చేస్తున్నాం. 4వేల పెన్షన్, అన్న క్యాంటీన్లు, మెగా డీఎస్సీతో 16వేల టీచర్ పోస్టుల భర్తీ, 6వేల కానిస్టేబుల్ పోస్టుల భర్తీ, 10వేల పోస్టులతో జాబ్ క్యాలండర్, చేనేతలకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్ కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్, మత్స్యకార సేవలో, అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, దీపం 2 పథకంలో ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఇంటిలో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం అందిస్తున్నాం.

**అభివృద్ధి – సంక్షేమంపై చర్చకు నేను రెడీ!**

ఒకే రాష్ట్రం - ఒకే రాజధాని - అభివృద్ధి వికేంద్రీకరణ మన విధానం. దేశవ్యాప్తంగా వచ్చే పెట్టుబడుల్లో ఈరోజు 25శాతం ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్, ఫైటర్ జెట్ ప్రాజెక్టులు ఏపీకి క్యూకడుతున్నాయి. నేను టీమ్ 11 కెప్టెన్ కి ఒక ఆఫర్ ఇస్తున్నా. సమయం, తేదీ మీరు ఫిక్స్ చేయండి. సంక్షేమంఅభివృద్ధిపై చర్చకు నేను రెడీ. అభివృద్ధి - సంక్షేమం హడావిడిలో పడి మనం కొన్ని విషయాలు మరచిపోయాం. సైకోహయాంలో బీసీలు, దళితులు, మైనారిటీలపై జరిగిన దాడులను మనం మర్చిపోవద్దు. తన అక్కను ఎందుకు ఏడపించావని అడిగినందుకు బిసి బిడ్డ అమరనాథ్ గౌడ్‌ను పెట్రోల్ పోసి తగలబెట్టారు. ఫేస్ మాస్క్ అడిగిన దళిత డాక్టర్ సుధాకర్ ను వేధించి చంపేశారు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి వైసిపి ఎమ్మెల్సీ డోర్ డెలివరీ చేశారు. మైనారిటీ సోదరుడు అబ్దుల్ సలాం కుటుంబాన్ని వేధించి ఆత్మహత్య చేసుకునేలా చేశారు.

**మాది గూగుల్... మీది గొడ్డలి**

గొడ్డలి పార్టీ అంటే సైకోకి కోపం వచ్చింది అంట. మాది గూగుల్ - మీది గొడ్డలి. మాది ఫైటర్ జెట్స్ - మీది ఫ్యాక్షన్. మాది కియా - మీది కిడ్నాప్. బాబాయిని చంపింది గొడ్డలితో కాదా? తల్లిని ఇంటి నుండి బయటకు గెంటింది నిజం కాదా? చెల్లికి అన్యాయం చేసి ఆస్తులు కొట్టేసింది నిజం కాదా? అందుకే గొడ్డలి పార్టీ అంటున్నాం. తెలుగు దేశం పార్టీ సిద్ధాంతాలలో బలమైన పునాది ఉంది. మారుతున్న కాలానికి తగ్గట్టు విధానాల్లో కూడా మార్పు రావాలి. గత మహానాడులో మనం ఆరు సూత్రాలు ప్రకటించాం. మనం చేసే ప్రతి పనిలో మన ఆరు సూత్రాలు గుర్తుండాలి. తెలుగు జాతి విశ్వఖ్యాతి / యువగళం / స్త్రీ శక్తి /పేదల సేవలో - సామాజిక న్యాయం / అన్నదాత కు అండగా / కార్యకర్తే అధినేత. నేను పార్టీలో మార్పుల కోసం ఎక్కువ పోరాడతాను. జిల్లా పార్టీ వ్యవస్థ నుంచి పార్లమెంట్ పార్టీ వ్యవస్థకు తీసుకురావడానికి పెద్ద పోరాటం చేశాను. ముందు ఎవరూ ఒప్పుకోలేదు.. నేను అలిగి ఇంట్లో పడుకోలేదు. అందరిని ఒప్పించి మార్పు చేశాం.

**ఫేక్ ప్రాపగాండాను తిప్పికొట్టాలి**

నిజం గడప డేట్ ముందు అబద్ధం ప్రపంచం చుట్టి వస్తుంది. బాబాయిని చంపి కత్తి బాబుగారి చేతిలో పెట్టారు. వైసిపి ఫేక్ ప్రాపగాండాను గట్టిగా తిప్పికొట్టాలి. ఇప్పుడు రోజుకో కుట్రతో వస్తున్నారు. ఇప్పుడు డీఎస్సీ గురించి మాట్లాడుతున్నారు. సైకో... నీది టెన్త్ క్లాస్ పేపర్ కొట్టేసిన హిస్టరీ ... నాది స్టాన్‌ఫోర్డ్ హిస్టరీ. టీచర్లను లిక్కర్ షాప్ ముందు నిలబెట్టిన హిస్టరీ నీది... టీచర్లను ట్రైనింగ్ కోసం సింగపూర్ పంపిన హిస్టరీ నాది. 5 సంవత్సరాల్లో ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయని హిస్టరీ నీది ... 16,347 టీచర్ పోస్టులు ఒక్కసారిగా భర్తీ చేసిన హిస్టరీ నాది. జాబ్ క్యాలెండర్ అని సాక్షి క్యాలెంటర్ చేతిలో పెట్టిన హిస్టరీ నీది ... 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన హిస్టరీ నాది. ఇక నుంచి మనం గేర్ మార్చాలి. మిషన్ మోడ్‌లో పని చేయాలి. ప్రతి ఎన్నికలోనూ మనమే గెలవాలి —— అదే మన గోల్. ప్రజల్లోకి వెళ్దాం. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తాయి. అహంకారం వద్దు. అహంకారం చూపిన వారికి 151 కాస్తా 11 అయింది చూశాం. ప్రజలకు సేవ చేయడం మన ధ్యేయం. మనం అనుకున్నది సాధించాలంటే ప్రభుత్వ కొనసాగింపు ముఖ్యం. ఒకే ప్రభుత్వం ఉండటం వల్లే గుజరాత్, ఒడిశా రాష్ట్రాలు అభివృద్ధి సాధించాయి. డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ మన బలం. మనకు నమో ఉన్నారు. నమో అంటే నాయుడు, మోడీ. పవన్న కాంబోతో పోలవరం, విశాఖ రైల్వే జోన్, విశాఖ ఉక్కు, అమరావతి, కర్నూల్ హైకోర్టు బెంచ్ సాధించామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు.





# నిర్లక్ష్యానికి నిదర్శనం ఈ భారీ అగ్ని ప్రమాదం

**తెనాలిమే27మనసులో మాట**

ఆటోనగర్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాద ఘటన అత్యంత ఆందోళనకరం.ఘటన స్థలాన్ని బుధవారం రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి,తెనాలి నియోజకవర్గ శాసనసభ్యులు నాదెండ్ల మనోహర్ పరిశీలించారు.ఈసందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ ఈ ఎండాకాలంలో తీవ్ర ఉష్ణోగ్రతలు కొనసాగుతున్న నేపథ్యంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే ఇటువంటి ప్రమాదాలు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. వ్యాపారాలు నిర్వహించే ప్రతి ఒక్కరూ సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా త్వరగా మంటలు అంటుకునే జ్వలనశీల లిక్విడ్స్, పెయింట్ థిన్నర్స్, ఇతర దహనశీల పదార్థాలను భద్రతా ప్రమాణాల ప్రకారం మాత్రమే నిల్వ చేయాలని హెచ్చరించారు. టోనగర్‌లో జరిగిన ఈ ఘటనలో భారీగా ఫ్లామబుల్ మెటీరియల్స్, పెయింట్‌కు ఉపయోగించే థిన్నర్స్ దాదాపు 15 వేల లీటర్ల వరకు నిల్వ ఉంచడం చాలా ప్రమాదకరమని పేర్కొన్నారు.అంత పెద్ద మొత్తంలో నిల్వ ఉంచడానికి సరైన అనుమతులు,ఫైర్ సేఫ్టీ క్లియరెన్స్, ఎన్‌ఓసీలు లేవని ప్రాథమిక సమాచారం ద్వారా తెలిసిందని తెలిపారు.ఇది పూర్తిగా నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఈ ప్రమాదాన్ని అదుపులోకి తీసుకురావడానికి ఫైర్ డిపార్ట్‌మెంట్ అధికారులు దాదాపు ఎనిమిది గంటల పాటు తీవ్రంగా శ్రమించారని, చుట్టుపక్కల ప్రజలు భయాందోళనలకు గురై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. ఇకపై ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. ఆటోనగర్‌లో డోర్ టు డోర్ ఆడిట్ నిర్వహించి, ఎక్కడెక్కడ జ్వలనశీల పదార్థాలు అక్రమంగా నిల్వ చేస్తున్నారో గుర్తించి వారికి నోటీసులు ఇవ్వాలని సూచించారు. ఫైర్ డిపార్ట్‌మెంట్ సర్టిఫికేషన్,ఎన్‌ఓసీ తప్పనిసరిగా ఉండేలా కఠిన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు. ఆటోనగర్ అనేది వర్క్‌షాపులు ,చిన్న పరిశ్రమలు, కార్మికులకు ఉపాధి కల్పించే కార్యకలాపాల కోసం ఏర్పాటు చేయబడిందని, కానీ భారీ స్థాయిలో కెమికల్స్, లిక్విడ్స్ నిల్వ చేసి ట్రేడింగ్ చేసే ప్రాంతంగా మారకూడదని అన్నారు.ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరామని, సమాజ భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్నీ సహించబోమని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

# నరసరావుపేటలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు – వర్చువల్ విధానంలో 'మహానాడు పసుపు జాతర–2026'

- ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు జానీ సైదా, డాక్టర్ కోడెల శివరాం
- ఆర్థిక క్రమశిక్షణ, ఇంధన పొదుపు లక్ష్యంగా వర్చువల్ విధానంలో నిర్వహణ



**నరసరావుపేట మే 27 (మనసులో మాట)::**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్రుల ఆరాధ్య దైవం, మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ నందమూరి తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట భువనచంద్ర టౌన్ హాల్ నందు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక ఉత్సవం "మహానాడు పసుపు జాతర-2026"బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ) మర్రి రాజశేఖర్, నరసరావుపేట శాసనసభ్యులు (ఎమ్మెల్యే) డాక్టర్ చదలవాడ అరవింద బాబు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జానీ సైదా మరియు ప్రముఖ నేత డాక్టర్ కోడెల శివరాం హాజరైనారు. కార్యక్రమం ప్రారంభంలో భాగంగా నాయకులు నరసరావుపేట పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ స్మరణతో సభను ప్రారంభించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఇంధన కొరత, ఆర్థిక ఒత్తిడి పరిస్థితుల నేపథ్యంలో.. ఇంధన పొదుపు, ఆర్థిక క్రమశిక్షణ పాటించాలంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపును గౌరవిస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ ఏడాది మహానాడును తొలిసారిగా వర్చువల్ విధానంలో నిర్వహించారు. ఇందుకోసం భువనచంద్ర టౌన్ హాల్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వర్చువల్ స్క్రీన్ల ద్వారా నాయకులు,నియోజకవర్గ పరిధిలోని కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో ఏకకాలంలో పాల్గొన్నారు.కేంద్ర పార్టీ కార్యాలయం నుండి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ మరియు ఇతర ముఖ్య నాయకులు వర్చువల్ వేదిక ద్వారా అందించిన సందేశాలను స్థానిక నాయకులు, కార్యకర్తలు శ్రద్ధగా వీక్షించారు. పార్టీ ప్రవేశపెట్టిన పలు కీలక తీర్మానాలను నరసరావుపేట మహానాడు వేదికగా ఏకగ్రీవంగా అభినందిస్తూ,తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పల్నాడుజిల్లాకు చెందిన పార్టీ ముఖ్య నేతలు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల అధ్యక్షులు, తెలుగు తమ్ముళ్లు,ఎన్టీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వర్షం దాటికి కొప్పు కూలిన రేకుల షెడ్డు

**నాదెండ్ల మే 27,మనసులోమాట,**

పల్నాడు జిల్లా,నాదెండ్ల మండలం, సంక్రాంతి పాడు గ్రామంలో నిన్న రాత్రి కురిసిన ఈదురు గాలులు, వర్షం, దాటికి రోడ్లు, కాలువలు, మురికి నీటితో నిండిపోయి నాయి, అంతేగాక గ్రామంలో తోట సీతారామరాజు, తన యొక్క రేకుల షెడ్డు,అందులో ట్రాక్టర్ బాడీ తో,సహా ఉన్నది, అయితే వాన, గాలి, పెద్ద ఎత్తున రావడంతో, తోట సీతారామ రాజు షెడ్డు, అక్కడికక్కడే ట్రాక్టర్ పై కూలిపోయినది, దీనిలో భాగంగా ట్రాక్టర్ పై చిన్నచిన్న రిపేర్లు కలిగిన, పెద్ద నష్టం కాలేదు, రేకుల షెడ్ పూర్తిగా ధ్వంసం అయింది, దీనిలో ఆ సమయంలో మనుషులు ఎవరు లేకపోవడం వల్ల ప్రాణ నష్టం కలగలేదు.



# బాలసుబ్రహ్మణ్యం పేరుతో కళా పరిషత్ ఏర్పాటు చేయడం అభినందనీయం..

- గొప్ప గాయకుడు బాలసుబ్రమణ్యం: ఎమ్మెల్యే జూలకంటి..
- స్వర నీరాజనం పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జూలకంటి..

**మాచర్ల.27 మే (మనసులో మాట)**

మాచర్ల పట్టణంలో గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం పేరుతో కళాపరిషత్ ఏర్పాటు చేసి ప్రతి ఏడాది రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో పాటల పోటీలు నిర్వహించడం అభినందనీయమని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు.వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో పాటల పోటీల వాల్పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. జూన్ 7వ తేదీన ఆదివారం మాచర్ల పట్టణంలోని మానుకొండ కళ్యాణ మండపంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో సినిమా పోటీలను నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిని ముఖ్యఅతిథిగా హాజరు కావాలని కళా పరిషత్ అధ్యక్ష కార్యదర్శులు పఠాన్ జాన్ ఖాన్, మాగులూరి రాంబాబులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాజబోయన మదు యాదవ్, వజ్రం నాయక్,కళ్లం రామంజిరెడ్డి, కొండలు తదితరులు ఉన్నారు.

# గుంటూరు నగర సుందరీకరణకు పటిష్టమైన చర్యలు

- సురక్షితమైన కూడళ్ల ఏర్పాటు
- ల్యాండ్ స్కాపింగ్ ఏర్పాటుకు ప్రధాన కూడళ్ళ ఎంపిక
- నగరంలో జిల్లా కలెక్టర్... మున్సిపల్ కమీషనర్ సుడిగాలి పర్యటన



**గుంటూరు మే 27 (మనసులో మాట )::**

గుంటూరు పట్టణంలో సుందరమైన, సురక్షితమైన కూడళ్లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ మరియు గుంటూరు నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారి సి.యం. సాయి కాంత్ వర్మ జీఎంసీ అధికారులను ఆదేశించారు. నగరంలోని రహదారులు, కూడళ్లను గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్ తో కలిసి జిల్లా కలెక్టర్ బుధవారం పరిశీలించారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జీఎంసి విభాగాధిపతులు, అధికారులతో సమీక్షించారు. తొలుత ఏపియుఐఏఎంఎల్ ప్రతినిధులు రూపొందించిన ప్రతిపాదనలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కి నగర కమిషనర్ హిందూ కాలేజీ కూడలి, బి.ఆర్ నాయుడు, కలెక్టర్ కార్యాలయం కూడలి, మూడు బొమ్మల జంక్షన్, చుట్టుగుంట జంక్షన్, మెడికల్ క్లబ్ జంక్షన్ సుందరీకరణ., వి.ఐ.పి రహదారిలో ల్యాండ్ స్కాపింగ్ తదితర అంశాలను వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రహదారి నిర్మాణంలో పక్కాగా నిర్దేశిత నిబంధనలు పాటించాలని ఆదేశించారు. రహదారి నిర్మాణం జరిగిన తర్వాత కనీసం రెండు సంవత్సరాల వరకు వాటిని తవ్వరాదని స్పష్టం చేశారు. కేబుల్ లు వంటివి వేయుటకు కొన్ని సంస్థలకు అవసరం ఉంటుందని, ఆయా సంస్థలతో ముందుగానే సమావేశం నిర్వహించి తెలియజేయాలని, వారి అవసరాలు సమర్పించాలని సూచించారు. నగర పాలక సంస్థ చేపట్టే అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, పైప్ లైన్ లు వేయడం, సి.సి కెమెరాలు ఏర్పాటు వంటి వాటిని కూడా చేపట్టరాదని, ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణంలోని జంక్షన్ల వద్ద ఎక్కడా తీగలు వేలాడుతూ కనిపించరాదని అన్నారు. జంక్షన్ ల వద్ద టేబుల్ టాప్ లు పక్కగా ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణకు అనువుగా జంక్షన్ లు ఉండాలని, హై మాస్ట్ లైటింగ్ ఏర్పాటు చేయు స్థలం, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయు స్థలం శాస్త్రీయంగా ఉండాలని ఆదేశించారు. జంక్షన్ వద్ద ఫౌంటైన్ లు ఏర్పాటు చేయాలని వాటికి కావలసిన సామర్థ్యం గల పరికరాలు పెట్టాలని, ప్రతి చోటా ఆకర్షణీయంగా ఉండాలని స్పష్టం చేశారు. జంక్షన్ ల వద్ద సూచిక బోర్డులు పక్కాగా ఉండాలని, వాటికి వెళ్ళే మార్గాలలో కాబుల్ స్టోన్ పెట్టాలని ఆదేశించారు. జంక్షన్ లు, మీడియన్ లు, రహదారులలో ఏర్పాటు చేసే విద్యుత్ దీపాలు సైతం శాస్త్రీయంగా ఉండాలని అన్నారు. వీధుల నుండి రహదారులకు అనుసంధానం అయ్యే రహదారులకు కూడా టేబుల్ టాప్ లు పక్కాగా ఉండాలని చెప్పారు. గ్రీన్ బెల్ట్ లు ఏర్పాటు చేయాలని, నీడను ఇచ్చే చెట్లను పెట్టాలని తెలిపారు. ఫూట్ పాత్ లు ఏర్పాటు పట్టణం మొత్తం ఒకే విధంగా ఉండాలని అన్నారు. అనంతరం త్రాగునీటి సరఫరా, పారిశుధ్యంపై సమీక్షించి, నగరంలో ఒక్క డయేరియా కేసు కూడా నమోదు కావడానికి వీలు లేదని, అందుకు తగిన విధంగా పైప్ లైన్ ఆడిట్ చేసి, వెంటనే అంచనాలు సిద్ధం చేసి అనుమతులు మనుజూరు చేయాలన్నారు. త్రాగునీటి కలుషితం జరిగితే పూర్తి భాద్యత ఇంజినీరింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. అలాగే నగర పరిధిలోని జాతీయ రహదారి వెంబడి పారిశుధ్య పనుల్లో మెరుగుదల ఉండాలని, ప్రత్యేకంగా అండర్ పాస్ ల వద్ద పోస్టర్స్ అంటించే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ అభివృద్ధి పనుల వివరాలు అడిగి తెలుసుకొని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా వేగంగా చేపట్టాలన్నారు. దోమల ఉధృతి తగ్గేలా యాంటీ లార్వా యాక్టివిటిలు, నీటి నిల్వ ప్రాంతాల్లో గంబూషియా చేపలను విస్తృతంగా వదలాలని బయాలజిస్ట్ ని ఆదేశించారు. సమావేశంలో అదనపు కమిషనర్ జి.సాంబశివరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఎస్ఈ వెంకటేశ్వర్రావు, ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, ఏపియుఐఏఎంఎల్ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# అమ్మవారి గుడిలో కొండచిలువ కలకలం

**ఇంద్రకీలాద్రి, మే 27 (మనసులో మాట )**

విజయవాడలోని శ్రీ కనక దుర్గా అమ్మవారి ఆలయంలో మెట్ల మార్గం ప్రాంగణంలో కొండచిలువ కలకలం రేపింది అమ్మవారి దర్శనానికి వెళ్ళటానికి మరియు మెట్ల పూజలు నిర్వహించే భక్తులు కనకదుర్గ నగర్ లోని గోశాల దగ్గరలో ఉన్నటువంటి మెట్లు మార్గం ద్వారా లోనీ మెట్లకు మెట్ల పూజ చేస్తు అమ్మవారు దర్శనం భక్తులు చెసుకుంటూ ఉంటారు. ఆ మెట్ల మార్గం దగ్గర ఉన్న వినాయకుడి గుడి పక్కన ఉన్న ప్రదేశంలో చెట్టుపై నుంచి ఉడతను తింటూ కిందపడిన కొండచిలువ బొయ్యో అందోలనకు గురి అయిన భక్తులు. ఒక్కసారిగా భారీ పాము కిందపడటంతో భక్తులు భయాందోళనలకు గురి అయ్యారు. అ ఘటనతో కొంతసేపు మెట్ల మార్గం ద్వారా భక్తులకు అమ్మవారి దర్శనాలను, రాకపోకలను దేవస్థానం సిబ్బంది కొంతసేపు నిలుపుదల చేశారు.



# వేసవి విజ్ఞాన శిబిరంలో పుస్తకాల ప్రదర్శన

**తెనాలి మే27మనసులో మాట**

పౌర గ్రంథాలయ శాఖా వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా స్థానిక నెహ్రూ రోడ్డులోని శాఖా గ్రంథాలయం కు 258 సాహిత్య విలువలు ఉన్న పుస్తకాలను గత శుక్రవారం అందుకున్నారు.బుధవారం గ్రంథాలయంలో పాఠకుల సందర్శనార్థం ప్రదర్శన ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి కె. పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న పుస్తకాలకు అదనంగా 258 పుస్తకాలను పౌర గ్రంథాలయ శాఖ అందజేశారని,ఈ పుస్తకాలలో సాహిత్యం,విజ్ఞాన శాస్త్రం,బాలల కథల పుస్తకాలు, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు ఉన్నాయని, ఈ సదవకాశాన్ని తెనాలి పరిసర ప్రాంతాల పాఠకులు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమములో కవి, రచయిత, ఆర్టీసీ కండక్టర్ డాక్టర్ అళ్ల నాగేశ్వర రావు,ఉపాధ్యాయులు శనగ పల్లి ఉమామహేశ్వర రావు, విష్ణు మొలకల భీమేశ్వర ప్రసాద్,భీమవరపు అప్పిరెడ్డి,అహమ్మద్ హుస్సేన్,విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని రికార్డు అసిస్టెంట్ లావణ్య సుధ, హెల్పర్ కె.పద్మావతి పర్యవేక్షించారు.

# ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

**చిలకలూరిపేట మే 27 మనసులో మాట**



ది రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్(టి అర్ ఎం పి ఏ ) చిలకలూరిపేట డివిజన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు గల్లా మురళీకృష్ణ మాట్లాడుతూ మనిషి శరీరంలోని జ్ఞానేంద్రియాలు అన్నింటిలోనూ కళ్ళు అత్యంత ముఖ్యమైనవని అందుకే సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్న మాటను స్ఫూర్తిగా తీసుకొని తన నియోజకవర్గం తో పాటు పరిసర ప్రాంత ప్రజలందరూ కూడా కంటి సమస్యలతో వారి జీవితాన్ని చీకటిమయం చేసుకోకుండా ప్రతి ఒక్కరూ సంపూర్ణ కంటి చూపుతో వారి జీవితాన్ని కొనసాగించాలనే సదుద్దేశంతో గత మూడు దశాబ్దాలుగా చిలకలూరిపేట నియోజకవర్గంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ స్థాపించి తన పుట్టినరోజు సందర్భంగా పేద ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ పేదవాడి కంటి వెలుగు గా జీవిస్తున్న మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అందరికీ స్ఫూర్తి ప్రదాత గా ఉన్నారని, దానిలో భాగంగా ఈ నెల 29వ తేదీ శుక్రవారం ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్తిపాటి గార్డెన్స్ నందు ప్రత్తిపాటి పుల్లారావు పుట్టినరోజు సందర్భంగా 43వ ఉచిత కంటి మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనదని, ఈ ఉచిత మెగా కంటి వైద్య శిబిరము జిల్లా అందత్వ నివారణ సంస్థ మరియు గుంటూరు పెద కాకాని శంకర కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఈ ఉచిత కంటి మెగా వైద్య శిబిరంలో కంటికి సంబంధించిన అన్ని సమస్యలకు పరీక్షలు చేసి అవసరము అయినవారికి శంకర కంటి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత శుక్లముల ఆపరేషన్ చేసి కళ్ళజోడులు అందజేస్తారని, ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని చిలకలూరిపేట, పరిసర ప్రాంత ప్రజలందరూ కూడా వినియోగించుకొని వారి కంటి సమస్యలను తీర్చుకోవాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో చిలకలూరిపేట డివిజన్ సభ్యులు ఖలీపాతుల్లా ఖాన్, కే శ్రీనివాసరావు, ఎస్ రాజేశ్వరి, ఎస్.కె రెహమాన్, సుందర రావు, రఫీ పాల్గొన్నారు.

# పనికి ఆహార పథకం పేదలకు ఉపాధి కల్పన

- **2001 నుండి 2003 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర కరువును ఎదుర్కోవటానికి పెట్టినదే ఈ పనికి ఆహార పథకం.**



**కారంపూడి, మే 27, (పల్నాడు జిల్లా ) మనసులో మాట :-**

2001 నుండి 2003 వరకు 900 మండలాలలో ఏర్పడిన తీవ్ర కరువు పరిస్థితులను ఎదుర్కొనుటకు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనికి ఆహార పథకం పేదలకు ఉపాధి అనే స్లోగన్ తో అప్పటి కరువు పరిస్థితులను ఎదుర్కొనుటకు ప్రవేశపెట్టినదే ఈ ఉపాధి హామీ పథకం. ఇంకా వివరాల్లోకి వెళితే 2001 నుండి 23 వరకు వర్షాభావం వల్ల, నాగార్జునసాగర్ కు నీరు రాకపోవటం, భూగర్భ జలాలు ఇంకిపోయి కొన్ని ప్రాంతాలలో బోరు బావులు పని చేయకపోవడం, వలన రాష్ట్రంలో సుమారు 900 మండలాలకు పైగా ఏర్పడిన కరువును నివారించేందుకు, రైతు కూలీలు పని చేయడానికి ముందుకు వచ్చే ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించడం లక్ష్యంగా ఈ పథకాన్ని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అప్పుడు కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వ ప్రధాని వాజ్పేయిని ఒప్పించి, రాష్ట్రంలో ఉపాధి హామీ పనులను దిగ్విజయంగా నడిపించి కరువు ప్రాంతాల్లో బాధలు పడుతున్న వ్యవసాయ కూలీలకు, చిన్నా, మధ్యతరగతి ప్రజలకు ఈ ఉపాధి హామీ పథకం ద్వారా ఆదుకోవడం జరిగింది . అప్పటిలో ప్రతిపక్ష హోదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ పనికి ఆహార పథకం అమలులో తెలుగుదేశం ప్రభుత్వం విఫలమవుతుందని, రాజకీయంగా దానిని ఉపయోగించుకోవచ్చు అని ఆశగా ఎదురుచూసిన కాంగ్రెస్ నాయకుల ఆశలను, వారి అంచనాలను తలకరిందులు చేస్తూ, మొదటి విడతగా లక్ష టన్నుల బియ్యం, రెండో విడతగా ఐదు లక్షల టన్నుల బియ్యం రాష్ట్రానికి వచ్చే విధంగా పనికి ఆహార పథకం పనులను చేపించి కరువు బారిన పడిన రైతు, రైతు కూలీలు, చిన్నా మధ్యతరగతి ప్రజలను ఆదుకోవటం జరిగింది. దీనితో అప్పటి కాంగ్రెస్ నాయకులు ఆశించిన విధంగా పనికి ఆహార పథకం నిర్వీర్యం కాకుండా పనులు చేయించి, వచ్చిన బియ్యాన్ని దుర్వినియోగం చేయనీయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని అప్పటి మూడు సంవత్సరాలు పాటు 55 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రాష్ట్రానికి రప్పించి వివిధ శాఖల లోను, వివిధ రకాలైన శాశ్వత కట్టడాలలో ఉపాధి హామీ పనులను నిర్విఘ్నంగా విజయవంతంగా పనులు చేయించి, విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని నడపడం చూసి, బియ్యం దుర్వినియోగం అవుతున్నాయని గగ్గోలు పెట్టడం ఆనాటి కాంగ్రెస్ పార్టీ నాయకులకు అలవాటుగా మారిపోయిందని అప్పటి యువకులు, ఇప్పటి పెద్దవారు చెబుతుంటారు. ఆ తరువాత ఈ పనికి ఆహార పథకం పేరును మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గా నామకరణం చేస్తూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 2006 ఫిబ్రవరి రెండో తేదీన హర్యానాలోని మహేంద్ర గడ్ మరియు సిర్సా జిల్లాలలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రారంభించడం జరిగింది.

ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యాలు : నైపుణ్యంలేని శారీరక పనులు చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చే ప్రతి కుటుంబానికి 100 రోజుల వేతన పనులను చూపించటం. పని సమయాల్లో ఉపాధి హామీ శ్రామికులకు రక్షణ కల్పించడం. వారి ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవడం.

ఇలా మొదలైన ఈ పనికి ఆహార పథకం ప్రస్తుతం నవ్వుల పాలై కుంటి నడక నడుస్తుందని విమర్శలు వస్తున్నాయి. ఈ పథకంలో రాజకీయ జోక్యం ఎక్కువయ్యి తమ బంధు, అనుచర గణానికీ జాబ్ కార్డులు ఇప్పిస్తూ, వారు చెప్పిందే వేదవాక్కుగా కొనసాగుతుందని ఘాటుగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ పనికి ఆహార పథకంలో పలనాడు జిల్లా కారంపూడి మండలంలో వారు, వీరు అని లేకుండా అంతా కష్టజీవులై కష్టపడుతూ ఈ ఉపాధి హామీ పనులలో పాల్గొన్నట్లుగా ఫోటోలు ఇచ్చి, ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్న, తనిఖీలకు వస్తున్న అధికారులకు మాత్రం ఇవేమీ కనిపించడం లేదని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. మేము ఎండలలో కష్టపడి పని చేస్తున్న, కొంతమంది రాజకీయ నాయకుల అండదండలతో ఫీల్డ్ అసిస్టెంట్లను నయానో భయానో లొంగ తీసుకుని మస్టర్ వేసే విధంగా చేస్తున్నారని, ఎండలను సైతం లెక్క చేయక తమ భుక్తి కోసం, ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తున్న శ్రామికులు విచారం వ్యక్తం చేస్తున్నారు . మరీ ముఖ్యంగా కారంపూడి మండలంలో మద్యం బెల్ట్ షాపుల వారు, కిరాణా షాప్ లో వారు, ఫైనాన్స్, మరియు స్టూడియోలవారు, నిత్యం తమ తెల్ల చొక్కాలు నలగకుండా తిరిగే రాజకీయ నాయకులు, వార్తాపత్రికల రిపోర్టర్స్, వారి భార్యలను సైతం ఉపాధి హామీ పథకంలో పని చేయించిన ఘనత కారంపూడి మండల ఉపాధి హామీ పథకంలోని క్రింది స్థాయి నుండి పై స్థాయి అధికారుల వరకు అభినందనీయులని మండల ప్రజలు చతురోక్తులు,విసురుతున్నారు. ఇలాంటి వారందరూ పని చేయకుండానే మస్టర్లలో ఉండటం, తరచుగా తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు కూడా పట్టించుకోకుండా ఉపాధి హామీ పథకాన్ని నీరు గారుస్తూ దుర్వినియోగం చేస్తున్నారని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు ఆ పై అధికారులు స్పందించి ఉపాధి హామీ పనుల్లో అవినీతి జరగకుండా చూడవలసినదిగా ఉపాధిహామీ శ్రామికులు కోరుతున్నారు.

### చిలకలూరిపేటలో తీరని గుంతల భయం..

# ప్రాణాలను బలిగొంటున్న నిర్లక్ష్యం

**చిలకలూరిపేటమే 27 మనసులో మాట**

పట్టణంలోని ప్రధాన రహదారుల పై అధికారులు, కాంట్రాక్టర్లు తీసి వదిలేస్తున్న గుంతలు సామాన్యుల పాలిట మృత్యుపాశాలుగా మారుతున్నాయి. అభివృద్ధి పనుల పేరిట రోడ్లను తవ్వి, పని పూర్తయిన తర్వాత వాటిని పూడ్చకుండా వదిలేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

**తాజాగా మరో ప్రమాదకర గుంత..**

చిలకలూరిపేట పట్టణంలోని సీఆర్ కాలనీ, నారాయణ స్కూల్ వెళ్లే మలుపు వద్ద సుమారు నాలుగు అడుగుల లోతు గల గుంతను తీసి అలాగే వదిలేశారు. రాత్రి సమయాల్లో ఈ గుంత ప్రయాణికులకు అస్సలు కనిపించడం లేదు. దీనివల్ల ఆ మార్గంలో వెళ్లే పిల్లలు, వృద్ధులు మరియు



వాహనదారులు ప్రమాదవశాత్తు అందులో పడి తీవ్రంగా గాయపడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**నిండు ప్రాణం బలి..**

ఇదే నిర్లక్ష్యం కారణంగా వారం రోజుల క్రితం పట్టణంలోని మద్ది నగర్, చీరాల రోడ్ వద్ద తీసిన గుంతల వల్ల ఒక యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. అప్పట్లో రోడ్డుపై ఉన్న గుంతను గమనించక బైక్‌పై వెళ్తున్న యువకులు దాన్ని ఢీకొట్టడంతో, ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఆ గుంటని మేము తీయలేదు అంటే మేము తీయలేదని రెండు డిపార్ట్మెంట్ల అధికారులు అంటున్నారు...ఇంతకు ఆ గుంతనెవరు తీశారు...!??

**అధికారుల స్పందన కరువు**

పనులు పూర్తి చేసినా లేదా మధ్యలో నిలిపివేసినా, గుంతలను వెంటనే పూడ్చాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. కానీ, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, ప్రమాదకరంగా ఉన్న గుంతలను వెంటనే పూడ్చి వేయాలని, భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# డ్రోన్ కెమెరా సాయం తో అసాంఘిక కార్యకలాపాలకు చెక్

- **సి ఐ ఆవుల భాస్కర్**

**గురజాల, మే 27: (మనసులో మాట ):**

గురజాల పట్టణం లో అసాంఘిక కార్యకలాపాల కు చెక్ పెట్టేందుకు డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టామని సి ఐ ఆవుల భాస్కర్ అన్నారు. ఈ డ్రోన్ ల సాయం తో ఎక్కడో జనాలు లేని నిర్జీవ ప్రాంతల లో సైతం పేకాట స్తావరాలు కని పెట్టి చర్యలు తీసుకోవచ్చని ఆయన తెలిపారు. బుధవారం ఆయన డ్రోన్ కెమెరా ల పనితీరు ను పరిశీలన చేశారు.

# వక్ఫ్ ఆస్తులను కాపాడటంలో బోర్డు చైర్మన్ విఫలం

- **అబ్దుల్ అజీజ్ రాజీనామాకు షేక్ నాగుల్ మీరా డిమాండ్**

**గుంటూరు మనసులో మాట న్యూస్ మే 27**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వక్ఫ్ ఆస్తుల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపై ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నారా లోకేష్ గారు, 164 సీట్లతో ప్రజలు గెలిపించిన ప్రభుత్వంలో ముస్లిం వక్ఫ్ ఆస్తులపై జరుగుతున్న చర్యలు సమన్యాయానికి విరుద్ధమని ఆయన విమర్శించారు. దేవాదాయ శాఖ పరిధిలోని శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం (మంగళగిరి) భూములను APIIC కి 11 సంవత్సరాల పాటు లీజుకు ఇస్తూ 26052026న ప్రభుత్వం జీవో.యం.యస్.నం.310 జారీ చేసిందని, వక్ఫ్ బోర్డు పరిధిలోని అంజుమన్ఎఇస్లామియా (గుంటూరు) సంస్థ భూములను మాత్రం APIIC కోసం ల్యాండ్ అక్విజిషన్ పేరుతో స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. దేవుని భూములకు ఒక న్యాయం, అల్లాహ్ భూములకు మరో న్యాయం ఎందుకని ఆయన ప్రశ్నించారు. అన్ని మతాల ఆస్తులను సమానంగా చూడాల్సిన ప్రభుత్వం వక్ఫ్ ఆస్తుల విషయంలో వివక్ష చూపుతోందని షేక్ నాగుల్ మీరా తెలిపారు. ఇదే కొనసాగితే రాష్ట్రంలోని వక్ఫ్ ఆస్తులు పూర్తిగా ప్రమాదంలో పడే పరిస్థితి వస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.



నంద్యాలలో ఎస్పీ కార్యాలయం కోసం 20 ఎకరాలు, జడ్జి క్వార్టర్స్ కోసం మరో 20 ఎకరాల వక్ఫ్ భూములను ల్యాండ్ అక్విజిషన్ కింద తీసుకునేందుకు ప్రక్రియ ప్రారంభమైనట్లు సమాచారం అందుతోందని ఆయన వెల్లడించారు. ఈ పరిణామాలు రాష్ట్రంలోని ముస్లిం సమాజాన్ని తీవ్ర కలవరానికి గురిచేస్తున్నాయని పేర్కొన్నారు.వక్ఫ్ ఆస్తులను రక్షించాల్సిన బాధ్యత కలిగిన వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ తన బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తిగా విఫలమయ్యారని షేక్ నాగుల్ మీరా విమర్శించారు. ప్రభుత్వంతో మాట్లాడి, వక్ఫ్ చట్టానికి విరుద్ధంగా గుంటూరు జిల్లా కలెక్టర్ జారీ చేసిన ల్యాండ్ అక్విజిషన్ నోటిఫికేషన్‌పై కనీసం అభ్యంతరాలు కూడా దాఖలు చేయలేని పరిస్థితిలో ఉన్న చైర్మన్ అబ్దుల్ అజీజ్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజ భవిష్యత్తుకు సంబంధించిన పవిత్ర ఆస్తులని, వాటి పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపట్టేందుకు కూడా వెనుకాడబోమని షేక్ నాగుల్ మీరా హెచ్చరించారు.




# వేటపాలెంలో సైకిల్ చోరీ.. పోలీసుల చర్యలు కోరుతున్న ప్రజలు

**వేటపాలెం మే 27**
**మనసులో మాట**

బాపట్ల జిల్లా వేటపాలెం మండలం వేటపాలెంలోని శ్రీ పద్మావతి వెంకటేశ్వర దేవస్థానం ఎదురుగా ఉన్న మెడికల్ షాప్ వద్ద పార్క్ చేసి ఉంచిన సైకిల్‌ను గుర్తు తెలియని వ్యక్తి దొంగిలించిన ఘటన చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల వివరాల ప్రకారం, అనుమానితుడు కొంతసేపు అక్కడ అటూ ఇటూ తిరుగుతూ పరిస్థితిని గమనించి, ఎవరూ లేని సమయంలో మెల్లగా సైకిల్‌ను తీసుకెళ్లినట్లు తెలిపారు. ఇటీవల వేటపాలెం పరిధిలో వరుసగా జరుగుతున్న చోరీ ఘటనల నేపథ్యంలో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు తక్షణమే స్పందించి, దొంగతనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# ఈనెల 31న ఉదయాస్తమాన సేవ మహోత్సవం

**తెనాలి మే27మనసులో మాట**

కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామిని స్తుతిస్తూ తెనాలి పట్టణంలో శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 31వ తేదీన ఉదయాస్తమాన సేవా మహోత్సవం నిర్వహించనున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు ఆర్.వి.కిరణ్ కుమార్ తెలిపారు.బుధవారం స్థానిక బాలాజీరావు పేట లోని నారాయణ అష్టాక్షరి దివ్య క్షేత్రం గా రూపుదిద్దుకోనున్న కోట బద్రీనాథ్ గుప్తా స్థల ప్రాంగణం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఏడుకొండల స్వామికి 49 వారాలపాటు వెంకటేశ్వర స్వామి గానామృతం నిర్వహించడం జరుగుతుందని, గానామృతం ముగింపు సందర్భంగా 31వ తేదీన శ్రీనివాసునికి ఉదయాస్తమాన సేవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం సుప్రభాత సేవ తో ప్రారంభమయ్యే కార్యక్రమం లో అభిషేకం,తోమాల సేవ, సహస్రనామార్చన, శ్రీనివాస కళ్యాణం, గరుడసేవ, ఏకాంతసేవ కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు.అలాగే 30వ తేదీన గానామృతం ముగింపు కార్యక్రమానికి టిటిడి ఆగమ సలహాదారులు , జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆగమాధిపతి ప్రొఫెసర్ వేదాంతం విష్ణు భట్టాచార్యులు ముఖ్య అతిథిగా పాల్గొనడం జరుగుతుందనీ తెలిపారు. కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని శ్రీనివాసుని ఆశీస్సులు పొందాలని కోరారు. ట్రస్టు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు మూర్తి వెంకటేశ్వర, చంద్రశేఖర్, గుడివాడ బాలకృష్ణ జంధ్యం రామారావు,ట్రస్ట్ విద్యా కమిటీ చైర్మన్ బద్రీనాథ్ గుప్తా, కో ఆర్డినేటర్ రామలింగేశ్వర కుమార్ పాల్గొన్నారు.

# శాంతి కమిటీని ఏర్పాటు చేయాలి

**రేపల్లె మే 27మనసులోమాట**

కొల్లూరు మండలంలో గొడవలు కులాలు,రాజకీయ పార్టీలు గొడవలుగా మారకుండా వెంటనే గ్రామంలో శాంతికమిటీని ఏర్పాటుచేయాలి, దళితులను ఉద్దేశించి కులవివక్ష,హింసను ప్రేరేపిస్తూ మాట్లాడినా వారి మీద చర్యలుతీసుకోవాలి,అధికారులు,పోలీసులు సమన్వయంతో కొల్లూరులో శాంతి భద్రతలకు ఇబ్బందులు లేకుండా సాధారణ పరిస్థితి వచ్చేలాగా చూడాలి...సీపీఎం పార్టీగా రేపల్లె డీఎస్పీ,ఆర్డీవో లుకి వినతిపత్రాలు* రేపల్లె సబ్ డివిజన్ పరిధిలో కొల్లూరు గ్రామంలో జరిగిన గొడవలు నేపథ్యంలో శాంతికమిటీనీ తక్షణంఏర్పాటుచేయాలని,సాధారణ పరిస్థితులు వచ్చేలాగా చూడాలని రేపల్లె డిఎస్పి ఆవుల.శ్రీనివాసరావు గారికి,ఆర్డీవో ఆఫీస్ లో సీనియర్ అసిస్టెంట్ విజయేంద్రరావులకు వినతిపత్రాలు అందజేయడం జరిగింది.ఈ సందర్బంగా సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి.కృష్ణమోహన్,సిహెచ్. మణిలాల్ మాట్లాడుతూ* ఇరు వర్గాలు గొడవలో పోలీస్ స్టేషన్ వద్ద దాదులు పరిణామాలలో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి,గొడవలతో సంబంధం లేనటువంటి దళితులు మరియు ఇరు వర్గాలు పేర్లు పోలీస్ కేసు నుంచి తొలగించాలి,గొడవల అనంతరం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ మూటకట్టుకుని వెళతాం అంటూ దళితులు పట్ల కులవివక్ష,హింసను ప్రేరేపించేలాగా మాట్లాడిన వారి వ్యాఖ్యలు అహంకారపూరితంగా ఉన్నాయని ఇలాంటి వ్యాఖ్యలు గ్రామాల్లో ప్రజల ఐక్యతను దెబ్బతీస్తాయి అని విమర్శించారు,గొడవలకు ముందు,గొడవల అనంతరము కూటమిలో ఉన్న ప్రధాన రాజకీయ పార్టీలు జనసేన, తెలుగుదేశం నాయకులు రాజకీయ విమర్శ,ప్రతి విమర్శలు వల్ల కొల్లూరు గ్రామంలో శాంతి భద్రతలుదెబ్బతింటున్నాయి,భవిష్యత్తులో రోజువారి జీవన కార్యక్రమాల్లో ఆటంకాలు వస్తాయి, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ గొడవలుకి కారణం అవుతున్న వారు ఏ రాజకీయ పార్టీలో నాయకులైన వారిపట్ల చట్టపరమైన చర్యలు తీసుకోవాలి,ఇరు వర్గాల ప్రజలతో ప్రభుత్వ అధికారులు పోలీసులు శాంతికమిటీని ఏర్పాటుచేసి భవిష్యత్తులో వివాదాలు రాకుండా సమన్వయంతో వ్యవహరించేలాగా రేపల్లె ఆర్డీవో మరియు డిఎస్పీ గారు చొరవ చేయాలని,ఈ ఘటన కులాలు, రాజకీయాయ గొడవలు కారణం కాకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులుడి.ఆగస్టిన్,కే.ఆశీర్వాదం,సిహెచ్.ప్రకాష్ వి.మావో తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి వివాదం ఇరువు వర్గాల మధ్య ఘర్షణ

**చీరాల మే 27: (మనసులో మాట)**

బాపట్ల జిల్లా చీరాల మండలం బోయినవారిపాలెం గ్రామంలో ఆస్తి వివాదం ఉద్రిక్తతకు దారితీసింది. ఒకే కుటుంబానికి చెందిన సభ్యుల మధ్య జరిగిన ఘర్షణలో ఇరువర్గాలు దాడులకు పాల్పడగా పలువురు గాయపడ్డారు.
ఈ ఘటనలో బోయిన నాగేశ్వ రావు, సుబ్బాయమ్మ, జగదీష్, జంగిలి సురేష్ తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. గాయపడిన వారిని స్థానికులు వెంటనే చీరాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గ్రామంలో కొంతకాలంగా కొనసాగుతున్న ఆస్తి వివాదాలు ఇటీవల పోలీసు కేసుల వరకు వెళ్లినట్లు తెలిసింది. సమస్యను పోలీసులు, గ్రామ పెద్దలు కలిసి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో బోయిన మోహన కృష్ణ కిషోర్, శ్రీనివాసరావు, జంగిలి గోపి, నాగరాజు, రాజు, ఆవుల సతీష్, బోయిన రమేష్, కీర్తి బాలాజీతో పాటు మరికొంద రు కర్రలు, ఇనుప రాడ్లతో తమ ఇంటిపైకి వచ్చి దాడి చేశారని బాధితుడు జంగిలి సురేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.
ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

# వేడుకలా మహానాడు.. టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం

- సంక్షేమమే లక్ష్యం.. మహిళా సాధికారతకు తీర్మానాలు
- సూపర్ సిక్స్ హామీలతో... సుపరిపాలన

**రేపల్లె మే 27మనసులోమాట**



సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా తొలిసారిగా హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు వేడుకలు పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపాయి. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని మహానాడును విజయవంతం చేశారు. టిడిపితోనే నిజమైన సంక్షేమం అనే నినాదంతో సాగిన ఈ వేడుకల్లో మహిళా సాధికారత, యువత ఉపాధి, పార్టీ బలోపేతం వంటి అంశాలపై కీలక తీర్మానాలు చర్చకు వచ్చాయి.

స్థానిక పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు శివప్రసాద్‌తో కలిసి మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణా రావు, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ జెండాను ఆవిష్కరించారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వీరవల్లి కోటయ్య ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడి స్క్రీన్‌ల ద్వారా మహానాడు ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించారు. హైబ్రిడ్ విధానంలో మహానాడు నిర్వహించడంతో రాష్ట్ర కేంద్ర కార్యాలయం నుంచి గ్రామ స్థాయి పార్టీ కార్యాలయాల వరకు ఒకే వేదికపై లీడర్ నుండి కేడర్ వరకు వీక్షించారు. ఎల్ఈడి స్క్రీన్‌ల ద్వారా పార్టీ రాష్ట్ర నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు చేసిన ప్రసంగాలు కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపాయి. పార్టీ ఆవిర్భావ లక్ష్యాలు, సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై నాయకులు విస్తృతంగా చర్చించారు.


ఈ సందర్భంగా మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగుతోందని అన్నారు. గత పాలకులు అవలంబించిన విధ్వంస పాలన నుండి రాష్ట్రం వికాసం వైపు పయనిస్తుందని చెప్పారు. సంక్షేమం.. అభివృద్ధి రెండు కళ్ళుగా భావించిన కూటమి సర్కార్ పేదలకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలతో ముందుకుసాగుతుందన్నారు. సూపర్ సిక్స్ హామీలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అని పేరుగాంచిదన్నారు. ప్రజా సంక్షేమంతో పాటు.. అమరావతి రాజధాని అభివృద్ధి పనులను శరవేగంగా కొనసాగిస్తుందని తెలిపారు. ప్రతి కార్యకర్త కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ ప్రజల సంక్షేమానికే కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, మహిళా సాధికారత కోసం ప్రత్యేక విధానాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.

అనంతరం మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణా రావు మాట్లాడుతూ, మహానాడు కేవలం పార్టీ సమావేశం మాత్రమే కాదని, ఇది కార్యకర్తల ఆత్మీయ కలయికతో కూడిన ఒక స్ఫూర్తి దాయక వేదిక అని అన్నారు. పార్టీ బలోపేతం, ప్రజలకు మరింత చేరువ కావడం, సంక్షేమాన్ని గ్రామ స్థాయికి తీసుకెళ్లడం లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జీవి నాగేశ్వరరావు, వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, సూర్యరాజు, ధర్మ తేజ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాంతి కమిటీని ఏర్పాటు చేయాలి

**రేపల్లె మే 27మనసులోమాట**



కొల్లూరు మండలంలో గొడవలు కులాలు,రాజకీయ పార్టీలు గొడవలుగా మారకుండా వెంటనే గ్రామంలో శాంతికమిటీని ఏర్పాటుచేయాలి, దళితులను ఉద్దేశించి కులవివక్ష,హింసను ప్రేరేపిస్తూ మాట్లాడినా వారి మీద చర్యలుతీసుకోవాలి,అధికారులు,పోలీసులు సమన్వయంతో కొల్లూరులో శాంతి భద్రతలకు ఇబ్బందులు లేకుండా సాధారణ పరిస్థితి వచ్చేలాగా చూడాలి... సీపీఎం పార్టీగా రేపల్లె డీఎస్పీ,ఆర్డీవో లుకి వినతిపత్రాలు * రేపల్లె సబ్ డివిజన్ పరిధిలో కొల్లూరు గ్రామంలో జరిగిన గొడవలు నేపథ్యంలో శాంతికమిటీనీ తక్షణంఏర్పాటుచేయాలని,సాధారణ పరిస్థితులు వచ్చేలాగా చూడాలని రేపల్లె డిఎస్పి ఆవుల.శ్రీనివాస రావు గారికి,ఆర్డీవో ఆఫీస్ లో సీనియర్ అసిస్టెంట్ విజయేంద్ర రావులకు వినతిపత్రాలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి.కృష్ణమోహన్,సిహెచ్. మణిలాల్ మాట్లాడుతూ* ఇరు వర్గాలు గొడవలో పోలీస్ స్టేషన్ వద్ద దాడులు పరిణామాలలో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి,గొడవలతో సంబంధం లేనటువంటి దళితులు మరియు ఇరు వర్గాలు పేర్లు పోలీస్ కేసు నుంచి తొలగించాలి,గొడవల అనంతరం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ మూటకట్టుకుని వెళతాం అంటూ దళితులు పట్ల కులవివక్ష,హింసను ప్రేరేపించేలాగా మాట్లాడిన వారి వ్యాఖ్యలు అహంకారపూరితంగా ఉన్నాయని ఇలాంటి వ్యాఖ్యలు గ్రామాల్లో ప్రజల ఐక్యతను దెబ్బ తీస్తాయి అని విమర్శించారు,గొడవలకు ముందు,గొడవల అనంతరము కూటమిలో ఉన్న ప్రధాన రాజకీయ పార్టీలు జనసేన, తెలుగుదేశం నాయకులు రాజకీయ విమర్శ,ప్రతి విమర్శలు వల్ల కొల్లూరు గ్రామంలో శాంతి భద్రతలుదెబ్బతింటున్నాయి,భవిష్యత్తులో రోజువారి జీవన కార్యక్రమాల్లో ఆటంకాలు వస్తాయ, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ గొడవలుకి కారణం అవుతున్న వారు ఏ రాజకీయ పార్టీలో నాయకులైన వారిపట్ల చట్టపరమైన చర్యలు తీసుకోవాలి,ఇరు వర్గాల ప్రజలతో ప్రభుత్వ అధికారులు పోలీసులు శాంతికమిటీని ఏర్పాటుచేసి భవిష్యత్తులో వివాదాలు రాకుండా సమన్వయంతో వ్యవహరించేలాగా రేపల్లె ఆర్టీవో మరియు డిఎస్పీ గారు చొరవ చేయాలని,ఈ ఘటన కులాలు, రాజకీయాయ గొడవలు కారణం కాకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులుడి. ఆగస్టిన్,కే.ఆశీర్వాదం,సిహెచ్. ప్రకాష్ వి.మావో తదితరులు పాల్గొన్నారు.



# బక్రీద్ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు

**చిలకలూరిపేటమే 27 మనసులో మాట**

పవిత్రమైన బక్రీద్ పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులు పట్టణంలోని ఈద్గా మైదానం వద్ద ప్రశాంతమైన వాతావరణంలో ప్రార్థనలు చేసుకునేందుకు మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబు ఆదేశాల మేరకు శానిటరీ సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉంటూ ఈద్గా పరిసరాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రాంగణమంతా చెత్తాచెదారం లేకుండా చేసి, బ్లీచింగ్ మరియు శానిటేషన్ చర్యలను చేపట్టారు.

# జగన్ ను కలిసిన వైసిపీ రాష్ట్ర నేతలు

- గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తాం- గాబ్రియేల్, ఆంజనేయులు, మనోహర్ యాదవ్

**నరసరావుపేట మే 27 (మనసులో మాట):::**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గంటెనపాటి గాబ్రియేల్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎల్.కె. ఆంజనేయులు, మరియు బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్ యాదవ్ బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమకు పార్టీలో కీలక పదవులు ఇచ్చినందుకు గాను రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, మరియు పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి తమ వంతు కృషి పూర్తిగా చేస్తామని స్పష్టం చేశారు. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నాయకత్వాన్ని బలపరుస్తూ, పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తామని ప్రకటించారు. అదేవిధంగా పార్టీలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తామని వివరించారు.రాబోయే ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో అనేక చోట్ల అత్యధిక మెజార్టీతో గెలిపించే విధంగా శ్రేణులను సమాయత్తం చేస్తామని, తమపై నమ్మకంతో ఈ పదవులు కేటాయించినందుకు గాను వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉంటామని ఈ సందర్భంగా నేతలు పునరుద్ఘాటించారు.





మనసులో మాట

# డిజిటల్ మహానాడు తో పండగ వాతావరణం

**కొల్లూరు మే 27 (మనసులో మాట):**

కొల్లూరు మండలంలో డిజిటల్ మహానాడు డిజిటల్ మహానాడు ను అంగరంగ వైభవంగా నిర్వహించారు.



బుధవారం కొల్లూరు లోనే ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్ లో క్లస్టర్ 7, కాకతీయ కళ్యాణ మండపంలో క్లస్టర్ 8 ను నిర్వహించారు. ఈ సందర్భంగా క్లస్టర్ 8 లో బాపట్ల జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీపీ కనగాల మధు సూదన్ ప్రసాద్ మాట్లాడుతూ ముందుగా పోలీస్ స్టేషన్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జండాను ఎగరవేశారన్నారు.పార్టీ భావజాలాన్ని ప్రతి కార్యకర్తకు చేరవేసే విధంగా రూపొందించిన ఈ హైబ్రిడ్ విధానం భవిష్యత్ రాజకీయాలకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు.ఈ యేడాది మహానాడులో "స్త్రీశక్తి" ప్రధాన అంశంగా చర్చలు జరగడం విశేషమని, మహిళా సాధికారత, సంక్షేమం, అభివృద్ధిపై పార్టీ కట్టుబాటును ఈ వేదిక ద్వారా స్పష్టంగా తెలియజేస్తోందన్నారు. మహిళల భాగస్వామ్యం గణనీయంగా పెరగడం పట్ల పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, డిజిటల్ పాలన, యువత భవిష్యత్, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై జరిగిన చర్చలను కార్యకర్తలు ఎంతో ఆసక్తిగా వీక్షించారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ డి కృష్ణ, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ రాఘవరావు, కాసరనేని మోహన్, నరేష్, జ్ఞానేశ్వరి, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పెదకాకాని లో ఘనంగా 'డిజిటల్ మహానాడు' వేడుకలు

- **ఉత్సాహంగా పాల్గొన్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్**

**పెదకాకాని మే 27 (మనసులో మాట):**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పెదకాకాని మండలంలో"డిజిటల్ మహానాడు" కార్యక్రమం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని 4 క్లస్టర్లలకి పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని క్లస్టర్లలు ఏర్పాటు చేసిన తెరలపై మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం నుండి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరుగుతున్న మహానాడు ప్రత్యక్ష ప్రసారాన్ని నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ మాట్లాడుతూ గ్రామ కంట భూముల్ని అసెంటు భూముల్ని రెవిన్యూ అధికారులతో మాట్లాడి వారికి శాశ్వతంగా పట్టాలు అందించే విధంగా నాయకులు కార్యకర్తలు పని చేయాలని తెలిపారు.డిజిటల్ మహానాడు ద్వారా పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ముఖ్య నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.






# ప్రజల వద్దకే మహానాడు ఓ చరిత్ర

- **మహానాడు సదస్సులో ఎమ్మెల్యే మద్దులూరి**

**చీరాల మే 27 ( మనసులో మాట)**

గతంలో ఎన్నడు ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా ప్రజల వద్దకే టిడిపి మహానాడు పండుగను నిర్వహించడం ఓ చరిత్ర అని శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య కితాబిచ్చారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో నిర్వహించిన మొదటిరోజు మహానాడు సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గంలో 10 కస్టర్స్ పరిధిలో మహానాడు పండుగ వాతావరణం లో ప్రారంభమైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో ద్వితీయ తృతీయ శ్రేణి నాయకులు కార్యకర్తలతో కోలాహలంగా మహానాడు సదస్సులు ప్రారంభమయ్యాయి అన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపునందుకొని ప్రజలు తెలుగుదేశం జెండాలతో మహానాడు ప్రాంగణాలకు తరలివచ్చారన్నారు. ఐడీ కార్డులు ధరించి, పచ్చ చొక్కాలతో జెండాలు చేత పట్టుకొని మహానాడుకు హాజరు కావడం జరిగిందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పసుపు జెండాలు, ఎన్టీఆర్, చంద్రబాబు, లోకేష్ ఫోటోలు ఉన్న ఫ్లెక్సీలు దర్శనమిచ్చాయి. మొత్తం మీద మండల మరియు మున్సిపల్ పరిధిలో నిర్వహించిన మహానాడు వేదికలు ఉత్సాహపూరిత వాతావరణంలో సందడిగా మారాయి. నియోజకవర్గంలో క్లస్టర్ పరిధిలో నిర్వహించిన మహానాడు సదస్సుల ద్వారా దాదాపు పదివేల మంది నాయకులు కార్యకర్తలు పార్టీ అధినేతల ప్రసంగాలు వినే అవకాశం కలిగిందని ఎమ్మెల్యే అన్నారు. మహానాడుకు విచ్చేసిన ప్రజలకు క్లస్టర్ పరిధిలో ఎక్కడికక్కడ భోజనం ఏర్పాట్లు కూడా చేయడం జరిగిందని చెప్పారు. రెండు రోజులు పాటు జరిగే మహానాడు పండుగకు ఇంకా నాయకులు, కార్యకర్తలు మరియు పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని మహానాడు పండుగను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈనాటి మహానాడు సదస్సులకు మహానాడు చీరాల నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరీముల్లా, మద్దులూరి గౌరీ అమర్నాథ్, సజ్జ హేమలత, పాల్గొన్నారు.

# అక్షరాలతో ఎన్టీఆర్ చిత్రం



**తెనాలి మే27మనసులో మాట**


విశ్వ విఖ్యాత నటరత్న స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతి సందర్భంగా ఎన్టీఆర్ చిత్రాన్ని వారి తల్లి తండ్రులైన నందమూరి లక్ష్మయ్య చౌదరి, వెంకట రామమ్మ పేర్లు తో చిత్రించారు చిత్రకలోపాధ్యాయులు పణిదెపు వెంకట కృష్ణ (కృష్ణశ్రీ )
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెదరావూరు.

# వర్చువల్ పద్ధతి లో జరిగిన మహా నాడు

**గురజాల, మే 27: (మనసులో మాట ):**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశ్వ విఖ్యాత నట సార్వభౌమ పద్మశ్రీ స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 103 వ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా వర్చువల్ పద్ధతిలో రెండు రోజుల పాటు చేపట్టే మహానాడు కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు గురజాల లోని పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్ నందు నిర్వహించిన కార్యక్రమంలో యువ నాయకులు యరపతినేని నిఖిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీ||శే|| విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ నందమూరి తారకరామారావు ప్రతిమకి పూల మాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. తెలుగువారి ఖ్యాతిని, ఆత్మగౌరవాన్ని ప్రపంచం వ్యాప్తంగా చాటి చెప్పిన అన్న నందమూరి తారక రామారావు గురించి, ఆయన ప్రాముఖ్యత గురించి మరియు తెలుగుదేశం పార్టీ సాధించిన విజయాలను గురించి నేతలు కొనియాడారు.అదేవిదంగా తేదేపా సెంట్రల్ పార్టీ ఆఫీస్ నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ల యొక్క సందేశాన్ని లైవ్ వీడియో ద్వారా విన్నారు.కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు జమ్మిగుంపుల లక్ష్మి నారాయణ, మున్సిపల్ చైర్మన్ బడే జానీ,నాయకులు పాతూరి రామ కృష్ణ, నేలవెల్లి బొల్లయ్య, శ్రీరామ మూర్తి, అడపా శ్రీనివాస్, శరమాళ్ళ హనుమంతు, నజీమున్, మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA





# తెనాలిలో ఘనంగా మహానాడు

**తెనాలి మే27మనసులో మాట**

తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగాఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర క్రిష్టినా, కత్తెర సురేష్, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, తెనాలి నియోజకవర్గ పరిశీలకులు అప్పసాని రాజేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. మహానాడు సందర్భంగా స్థానిక ఐతానగర్ లింగారావు సెంటర్ లో నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం టీడీపీ జెండా ఆవిష్కరించి అక్కడ నుండి క్లస్టర్ మీటింగ్ జరిగే నన్నపనేని సీతారామయ్య సరస్వతమ్మ కళ్యాణ మండపం వద్దకు ర్యాలీగా వెళ్ళి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నన్నపనేని రాజకుమారి,నన్నపనేని సుధాకర్ క్లస్టర్ ఇంచార్జ్ అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, యూనిట్ ఇంచార్జ్ ఈదర వెంకట పూర్ణచంద్, కాకుమాను సత్యనారాయణ, వార్డు ప్రెసిడెంట్ వేమూరి గౌతమ్, మాజీ కౌన్సిలర్ అడుసుమల్లి వెంకటేశ్వర్రావు, నాయకులు కార్యకర్తలు వందలాదిగా పాల్గొన్నారు.స్థానిక మారీసుపేట లోని పెండ్యాల శుభమస్తు ఫంక్షన్ హాల్ లో తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పెండ్యాల వెంకటరావు, మంగమూరు హరిప్రసాద్, మంగమూరి యుగంధర్, శాఖమూరి నారాయణ ప్రసాద్, కొండా రమాదేవి, సుభాని,ఫణీంద్రదుర్గ,పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





# భౌతిక మరియు వర్చువల్ విధానములో వైభవంగా ప్రారంభమైనమహానాడు

**యడ్లపాడు మే 27 మనసులో మాట**

తెలుగుదేశం పార్టీ (టీడీపీ ) ప్రతిష్ఠాత్మక వార్షికోత్సవం 'మహానాడు 2026' 27,28 తేదీలలో రెండు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం హైబ్రిడ్ విధానంలో (భౌతిక మరియు వర్చువల్) జరుగుతోంది. మండలంలోని లింగారావు పాలెం, సందెపూడి గ్రామంలో నిర్వహించిన మహానాడు 2026 కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గుంటూరు మిర్చి యార్డు చైర్మన్ కుర్ర అప్పారావు, సీనియర్ నాయకులు కుర్రా రత్తయ్య,మండల పార్టీ అధ్యక్షులుకామినేని సాయిబాబు, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు కందిమల్ల రఘురామారావు, సొసైటీ చైర్మన్ మద్దినేని సుబ్బారావు, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, ముద్దన నాగేశ్వరరావు పాల్గొన్నారు. లింగారావు పాలెం గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ముఖ్య అతిథులు ముందుగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి,మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబా మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన యుగపురుషుడు, నందమూరి తారక రామారావుకు ఘన నివాళులు అర్పించడం నిజంగా ఒక గొప్ప మరియు బాధ్యతాయుతమైన అనుభూతి.తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన ఆ మహానేత ఆశయాలు, వారు చూపిన ప్రజా సేవ మార్గం ఎప్పటికీ ఆదర్శనీయం. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతంతో ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ముందుకు సాగడం ప్రతి ఒక్కరికీ గర్వకారణం అని అన్నారు.సందెపూడిలో గ్రామంలోనిర్వహిస్తున్న వర్చువల్ మహానాడు2026 వేడుకలను గుంటూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కుర్రా అప్పారావు,గ్రామ మాజీ సర్పంచ్ మద్దినీడి శివరామకృష్ణతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని మహానాడు వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కుర్ర అప్పారావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా మహానాడు కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ మాజీ సర్పంచ్ మద్దినేని శివరామకృష్ణ మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని నలుదిక్కుల చాటి చెప్పిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన పార్టీని విజనరీ నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పార్టీని ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచనలతో మొదటిరోజు మహానాడు కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ కుర్రా అప్పారావు, మండల పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబు, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు కందిమళ్ల రఘురామారావు, సొసైటీ చైర్మన్ మద్దినేని సుబ్బారావు, మద్దూరు వీరారెడ్డి, మద్దినేని శివరామకృష్ణ, కనపర్తి లక్ష్మీప్రసాద్,మురుకుట్ల శ్రీధర్ కుమార్ (బుజ్జి) తోకల రాజేష్, సాధినేని సుధీర్, మద్దూరి శ్రీనివాసరెడ్డి, పోపూరి వెంకట రత్తయ్య, పోపూరి రామారావు, పోపూరి రాఘవయ్య, పోపూరి వెంకయ్య, నక్క పోతురాజు, ముజావర్ సిలార్, షేక్ బుడే,మండలంలోని అన్నిగ్రామాల పార్టీ అధ్యక్షులు,యూనిట్ ఇన్చార్జులు, పార్టీ మండల కమిటీ సభ్యులు, మండల పార్టీ అనుబంధ విభాగాల సభ్యులు అభిమానులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నేటి నుంచి రెండు రోజుల పాటు పసుపు పండుగ తెలుగుదేశం పార్టీ మహానాడు

**మంగళగిరి మే 27 (మనసులో మాట )**

వర్చువల్‌గా భారీ స్థాయిలో మహానాడు నిర్వహణ.. ప్రతీ క్లస్టర్‌లోనూ మహానాడు నిర్వహిస్తోన్న శ్రేణులు.

కొత్తగా ఈ సారి స్త్రీ శక్తి థీమ్‌తో మహానాడు.. కేంద్ర కార్యాలయానికి పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కార్యవర్గాలు, స్పీకర్లు.

ఉదయం 09.10 గంటలకు పార్టీ కేంద్ర కార్యాలయానికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. పార్టీ జెండా ఆవిష్కరణ, జ్యోతి ప్రజ్వలన ఎన్టీఆర్‌కు నివాళితో ప్రారంభించిన మహానాడు.

ఉదయం 09.00 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ కొనసాగిన మహానాడు కార్యక్రమం..

10.40 గంటలకు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్న సీఎం చంద్రబాబు.

మొదటిరోజున స్త్రీశక్తి, కార్యకర్తే అధినేత, యువగళం, పేదల సేవలో అంశాలపై చర్చ.

**1851 క్లస్టర్లలో మహానాడును వీక్షించే అవకాశం..!**

24 క్లస్టర్లలో ఇంటర్నెట్ సమస్యతో మండల కేంద్రాల్లో ఏర్పాట్లు.. 25 క్లస్టర్లు లోక్ సభ నియోజకవర్గాల పార్టీ కార్యాలయాల్లోనూ ఏర్పాటు.

ఒక్కో క్లస్టర్ లో 300 మంది వీక్షించేలా ఏర్పాట్లు.. తొలిసారి అండమాన్ నుంచి శ్రేణులు ఆన్ లైన్ హాజరు.

ప్రతి అంశంపై తీర్మానాలకు ముందు ప్రత్యేక వీడియో ప్రదర్శన చేశారు

**హైబ్రిడ్ మహానాడులో 20 తీర్మానాలు..!**

ఏపీ 10, తెలంగాణ 4, ఉమ్మడిగా 4 తీర్మానాలు,అండమాన్ 1, చివరిగా ముఖ్యమైన రాజకీయ తీర్మానం.

తీర్మానాలపై మొత్తం 65 మంది ప్రసంగాలు.

పార్టీ కేంద్ర, రాష్ట్ర కమిటీల్లోని మొత్తం 250 మంది నేతలు.

క్లస్టర్లలో జరిగే మహానాడుకు పరిశీలకులుగా 90 మంది నియామకం.

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మహానాడు పండుగకు పార్టీ కార్యాలయానికి చేరుకున్న కార్యనిర్వాహక అధ్యక్షులు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్

టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు గారితో కలిసి పార్టీ జెండా ఆవిష్కరణ స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన కార్య నిర్వాహక అధ్యక్షులు నారా లోకేష్

పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి హైబ్రిడ్ విధానంలో మహానాడు నిర్వహణ రాష్ట్ర వ్యాప్తంగా క్లస్టర్లు, పార్టీ కార్యాలయాల నుంచి ఆన్ లైన్ ద్వారా పాల్గొననున్న టీడీపీ శ్రేణులు ఈ ఏడాది 'స్త్రీశక్తి' థీమ్ తో మహానాడు నిర్వహణ

మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా బలం.. సంచలన తెలుగు దిన పత్రిక





# ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డును మూసివేసిన దేవస్థానం

**ఇంద్రకీలాద్రి, 27 మే (మనసులో మాట)**

మే 28 నుండి ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్ పూర్తిగా మూసివేత – ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై కార్య నిర్వాహణ అధికారి శీనా నాయక్ సమీక్ష నిర్వహించారు.

ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఘాట్ రోడ్ మరమత్తు పనులు తేదీ 28 052026 (గురువారం) నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో, భక్తుల భద్రత దృష్ట్యా ఘాట్ రోడ్ వైపు వాహనాల రాకపోకలను పూర్తిగా నిలుపుదల చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శీనా నాయక్ తెలిపారు.

భక్తుల సౌకర్యార్థం శ్రీ కనకదుర్గ నగర్ వైపు నుండి ప్రత్యామ్నాయ రాకపోకలు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ రోజు సాయంత్రం 4 గంటలకు కార్య నిర్వహణ అధికారి కార్యాలయం నందు ఘాట్ రోడ్ మూసివేత, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు మరియు తీసుకోవాల్సిన తదుపరి చర్యలపై కార్యనిర్వహణ అధికారి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ బి.హెచ్. వి.ఎస్.ఎన్. కిషోర్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీమతి రమాదేవి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ (AEOs) శ్రీ బి.వి. రెడ్డి, శ్రీ పి.చంద్రశేఖర్, శ్రీమతి పి.సుధారాణి, శ్రీ ఎన్.రమేష్ బాబు, శ్రీ కె.గంగాధర్ తదితర అధికారులు పాల్గొన్నారు. భక్తుల సౌకర్యార్థం తీసుకున్న ముఖ్య నిర్ణయాలు & ఆదేశాలు:ప్రోటోకాల్ ఆఫీస్ మార్పు: ప్రస్తుతం ఘాట్ రోడ్డులో ఉన్న ప్రోటోకాల్ ఆఫీస్‌ను తక్షణమే కొండ దిగువన శ్రీ కనకదుర్గ నగర్‌లో కొత్తగా నిర్మించిన భవనంలోకి మార్చడానికి ఆదేశాలు జారీ చేశారు. ఉచిత బ్యాటరీ వాహనాలు: కొత్త ప్రోటోకాల్ ఆఫీస్ వద్ద భక్తుల రవాణా కొరకు ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో తగినన్ని బ్యాటరీ వాహనాలను నిరంతరం అందుబాటులో ఉంచనున్నట్టు తెలియజేశారు.

సిబ్బంది మరియు సెక్యూరిటీ పెంపు భక్తుల రద్దీని నియంత్రించడానికి ఘాట్ రోడ్ లో ఉన్న టికెట్ కౌంటర్ సిబ్బందిని కొత్త ప్రోటోకాల్ ఆఫీస్ వద్దకు మార్పు చేశారు.

అలాగే కొత్త ప్రోటోకాల్ ఆఫీస్ నుండి మహా మండపం వరకు అదనపు సెక్యూరిటీ గార్డులను, సూపర్‌వైజర్లకు విధులు కేటాయింపు.

ప్రత్యేక దర్శన పాయింట్: ప్రోటోకాల్ పరిధిలోకి వచ్చే భక్తుల దర్శనాల కోసం మహా మండపం వద్ద ఎటువంటి లోటుపాట్లు లేకుండా ప్రత్యేక పాయింట్‌ను ఏర్పాటు చేయనున్నారు.

నిత్య పూజల భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు నిత్య పూజలు, సేవల కొరకు కొండపైకి వచ్చే భక్తులకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఫెస్టివల్ విభాగం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

మైక్ ద్వారా నిరంతర సమాచారం ఘాట్ రోడ్ మూసివేత, ప్రత్యామ్నాయ మార్గాల గురించి భక్తులకు అవగాహన కల్పించేందుకు ఆలయ పరిసరాల్లో మైక్ ద్వారా నిరంతరం అనౌన్స్‌మెంట్స్ (ప్రచారం) చేయాల్సిందిగా ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు.

**వెహికల్ పార్కింగ్ నిమిత్తం ప్రత్యామ్యాయ ఏర్పాటు**

మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా గల ప్రదేశం లో వాహనాల పార్కింగ్ కు మరియు సీతమ్మవారి పాదాలు నుండి, కుమ్మరి పాలెం సెంటర్ నుండి, పున్నమి ఘాట్ నుండి నిరంతరం దేవస్థానం బస్సులు ఏర్పాటు కు చర్యలు. "ఘాట్ రోడ్ మరమత్తు పనుల దృష్ట్యా భక్తుల భద్రతను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకోబడింది.సుమారు 15 రోజుల పాటు AP గవర్నమెంట్ R&B శాఖ వారి ఆధ్వర్యంలో జరిగే ఈ పనుల నిమిత్తం దేవస్థానం అధికారులు,సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి. భక్తులు కూడా ఆలయ సిబ్బందికి సహకరించి, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము."కేవలం వృద్ధులకు, వికలాంగులకు, చంటి బిడ్డల తల్లులకు మాత్రమే లిఫ్ట్ వైపు నుండి కొండపైకి ప్రవేశం ఉంటుందని,మహా మండపం మెట్ల మార్గంలో కొండ పైకి చేరేందుకు ఏర్పాటు చేసామని కార్యనిర్వహణ అధికారి వికె శీనా నాయక్ తెలియజేశారు



## అర్బన్ బ్యాంక్ సేవలు అభినందనీయం

**బాపట్ల మే27 (మనసులోమాట)**

పట్టణంలోని ది కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు బుధవారం నుంచి ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. సుమారు వెయ్యి మంది పైగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ పంపిణీ కార్యక్రమం రోహిణి కార్తీ వరకు ఉంటుందని దీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ నరాలశెట్టి ప్రకాష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఎంతో అభినందనమని బ్యాంకుతో సంబంధం లేకుండా వారి సొంత నిధులతో వేసవికాలంలో ఎండ తీవ్రతకు తట్టుకోలేక ప్రజలు రోడ్లపై తిరగాలంటేనే భయపడుతున్నారు ఏదో ఒక పని మీద బయటకు వచ్చే ప్రజలకు ఈ విధంగా చల్లటి మజ్జిగ ఈ కొత్త పానెల్ చేయటం చాలా సంతోషించదగ్గ విషయమని ఆయన కొనియాడారు.

# కోలాహలంగా మహానాడు

**తాడికొండ,మే 27(మనసులో మాట)**

తెలుగుదేశం పార్టీ ప్రతి అడుగు ఒక సంచలనం అని దేశంలో విజన్ పాలిటిక్స్ కు నాంది పలికింది తెలుగుదేశం పార్టీ అని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు ఆయన బుధవారం నుంచి రెండు రోజులపాటు వర్చువల్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా 1875 క్లస్టర్ల వేదికగా నిర్వహిస్తున్న మహానాడు సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ లోని మూలస్థానేశ్వర స్వామి దేవాలయం ఆవరణలోని బాబాజీ కళ్యాణమండపము, స్థానిక అడ్డరోడ్ లో డిజిటల్ మహానాడు కార్యక్రమం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. క్లస్టర్ల వద్ద పండుగ వాతావరణం నెలకొని కార్యకర్తలు నాయకులలో పరస్పర ఆనందోత్సవాలతో అభినందనలు తెలుపుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. పండుగ వాతావరణంలో కోలాహలంగా మహానాడు జరిగింది.తాడికొండలో మూలస్థానేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో బాబాజీ కళ్యాణమండపం నందు జరిగిన టిడిపి మహానాడు కార్యక్రమంలో సీనియర్ నాయకులు కంచర్ల శివరామయ్య,త్రిపురనేని మల్లేశ్వర రావు, పలువురు గ్రామ పార్టీ అధ్యక్షులు,జడ్పిటిసి సభ్యులు, బూతు కన్వీనర్లు, ఎంపీటీసీలు సర్పంచులు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అడ్డరోడ్డు లో జరిగిన కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్ గట్టిపాటి సాంబశివ రావు,నీలాల కృష్ణారావు,యూనిట్ ఇంచార్జ్ దగ్గుపాటి శ్రీనివాసరావు, వడ్లమూడి సుదీర్,వెలగాల రంగా రావు,పలువురు గ్రామ పార్టీ అధ్యక్షులు,జడ్పిటిసి సభ్యులు, బూతు కన్వీనర్లు, ఎంపీటీసీలు సర్పంచులు, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.









# హైబ్రిడ్ విధానంలో మహానాడు కార్యక్రమం ప్రారంభం

- **క్లస్టర్ల వారీగా జరుగుతున్న మహానాడు**
- **తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఎన్ చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు వర్చువల్ గా మహానాడు**

**రేపల్లె మే 27మనసులోమాట**

పార్టీ సంస్థాగత బలోపేతానికి మహానాడు వేదిక కీలకమని మాజీ మంత్రి మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు పేర్కొన్నారు. పట్టణములోని వీరవల్లి కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ క్లస్టర్ స్థాయిలో హైబ్రిడ్ విధానంలో మహానాడు నిర్వహించడం ద్వారా గ్రామ స్థాయి కార్యకర్తల నుంచి రాష్ట్ర నాయకత్వం వరకు అందరినీ ఒకే వేదికపైకి తీసుకురావాలన్న లక్ష్యంతో పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు.ఒక ప్రాంతీయ పార్టీగా కోట్ల సంఖ్యలో సభ్యత్వాన్ని కలిగి రాష్ట్రవ్యాప్తంగా బలమైన నిర్మాణంతో నిలిచిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. పార్టీకి ఉన్న విస్తృత స్థాయి కేడర్ వ్యవస్థ, గ్రామ కమిటీల నుంచి జిల్లా స్థాయి నాయకత్వం వరకు ఏర్పాటైన శ్రేణులు, తెలుగుదేశం పార్టీ ప్రత్యేకతఅనివ్యాఖ్యానించారు. ఇటీవలి కాలంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని, యువత, మహిళలు, రైతులు, ఉద్యోగ వర్గాలు పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని చెప్పారు. సభ్యత్వం కేవలం సంఖ్య పరిమితి కాదని, ప్రతి సభ్యుడిని పార్టీ భావజాలంతో అనుసంధానం చేసి ప్రజా సమస్యలపై స్పందించే విధంగా తీర్చిదిద్దడమే అసలు లక్ష్యమని వివరించారు.పార్టీ అభివృద్ధి కోసం డిజిటల్ సాంకేతికతను వినియోగిస్తూ, హైబ్రిడ్ విధానంలో సమావేశాలు నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల కార్యకర్తలకూ నేరుగా నాయకత్వంతో అనుసంధానం కల్పిస్తున్నామని తెలిపారు. దీంతో పార్టీ నిర్ణయాలు వేగంగా కేడర్‌కు చేరడంతో పాటు, స్థానిక సమస్యలను పైస్థాయికి త్వరగా తీసుకెళ్లే అవకాశం ఏర్పడుతోందన్నారు. అదేవిధంగా, పార్టీ బలోపేతం కోసం శిక్షణ శిబిరాలు, బూత్ స్థాయి కమిటీల పునర్వ్యవస్థీకరణ, సోషల్ మీడియా బలోపేతం, యువ నాయకత్వానికి ప్రాధాన్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రజా సమస్యలపై మరింత చురుకుగా పనిచేసి, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచుతామని తెలిపారు.

బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేత, సినీ నటుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు అని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ అన్నారు. పట్టణంలోని వీరవల్లి కోటయ్య ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన మహానాడు వేదికలో ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందనీ అన్నారు.తెలుగువారి ఆత్మగౌరవం అనే మహత్తర నినాదంతో ఆయన పార్టీని స్థాపించి, తెలుగు ప్రజల స్వాభిమానానికి కొత్త దిశను చూపించారని కొనియాడారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సమానత్వం అనే సిద్ధాంతాలతో పార్టీ ముందుకు సాగుతూ కోట్లాది ప్రజల ఆదరణ సంపాదించుకుందని చెప్పారు. రాబోయే రోజుల్లో యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో భారీ స్థాయిలో పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సుమారు 23 లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. ఐటీ, తయారీ రంగం, ఎలక్ట్రానిక్స్, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు, సేవారంగాలలో పెట్టుబడులు ఆకర్షిస్తూ యువతకు ఉపాధి అవకాశాలు అందించే దిశగా కృషి జరుగుతోందన్నారు. రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు. పార్టీ బలానికి అసలైన ఆధారం కార్యకర్తలేనని అన్నారు. పార్టీ కార్యకర్తలే పార్టీకి నిజమైన అధినేతలు అని పేర్కొంటూ, గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కష్టపడాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ నాయకత్వాన్ని మరింతb బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, యువత భవిష్యత్తు కోసం వారి నాయకత్వంలో పార్టీ మరింత శక్తివంతంగా ముందుకు సాగుతోందనిఅభిప్రాయపడ్డారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని కోరారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధి నుంచి రాష్ట్ర పురోగతి వరకు ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పేర్కొన్నారు. యువత, రైతులు, మహిళలు, కార్మికులు అందరి సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలపడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు.

# వలస కార్మికులు రక్షణ చట్టాలను కఠినంగా అమలు చెయ్యాలి

- **రొంపిచర్ల విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన జార్ఖండ్ కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్**
- **కార్మిక శాఖ కార్యాలయంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ సిలార్ మసూద్ వినతిపత్రం అందజేత**

**నరసరావుపేట మే 27 (మనసులో మాట)::**

వలస కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పిస్తూ పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు ఉండేలా వలస కార్మికుల చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని సిఐటియు పల్నాడు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం సహాయ కార్మిక శాఖ పల్నాడు జిల్లా కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ బాబుల్ రెడ్డికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ సిలార్ మసూద్ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిలార్ మసూద్ మాట్లాడుతూ ఈ నెల 26న మండల కేంద్రం రొంపిచర్లలో విద్యుత్ స్తంభాలకు కొత్త వైర్లు ఏర్పాటు చేస్తూ ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్న సమయంలో కరెంట్ షాక్‌కు గురై జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన వలస కార్మికుడు బి.గోపి (21) మృతి చెందిన ఘటనను ప్రస్తావించారు. మృతుడి కుటుంబానికి వలస కార్మికుల చట్టం ప్రకారం లభించాల్సిన అన్ని ప్రయోజనాలు అందించాలని సంబంధిత కాంట్రాక్టర్ ద్వారా తగిన నష్ట పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మృతదేహాన్ని స్వగ్రామానికి ఇబ్బందులు లేకుండా తరలించే ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. పల్నాడు జిల్లాలో నిర్మాణ రంగం, సిమెంట్, సున్నం, స్పిన్నింగ్, జిన్నింగ్, ఇటుక తయారీ పరిశ్రమలు, రసాయన కంపెనీల్లో పెద్ద సంఖ్యలో వలస కార్మికులు పనిచేస్తున్నారని, అయితే వారికి చట్టప్రకారం కల్పించాల్సిన వసతి, భోజనం, వైద్య సదుపాయాలు, భద్రతా చర్యలు అమలు కావడం లేదని ఆరోపించారు. స్థానిక కార్మికులతో పోలిస్తే అధిక కూలి, ఉచిత నివాసం, వైద్య ఖర్చుల భారం యజమానులు భరించడం





వంటి నిబంధనలు అమలు చేయాల్సి ఉన్నప్పటికీ అవి కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని అన్నారు.ప్రమాదాలు జరిగినప్పుడు బాధిత కార్మికులను స్వగ్రామాలకు పంపించడం తప్ప బాధ్యత తీసుకోవడం లేదని, మరణించిన సందర్భాలలో కూడా సరైన నష్ట పరిహారం లేకుండా అంత్యక్రియలు నిర్వహిస్తున్న ఘటనలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఇల్లు, కుటుంబాలను వదిలి జీవనోపాధి కోసం వచ్చిన వలస కార్మికులకు భరోసా కల్పించేలా ప్రభుత్వం, కార్మిక శాఖ తక్షణమే చర్యలు తీసుకోవాలని సిఐటియు పల్నాడు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

మనసులో మాట

# విజన్ పాలిటిక్స్‌కు నాంది పలికింది టీడీపీయే-సీఎం చంద్రబాబు నాయుడు

- రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులతో 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యం
- రక్తాభిషేకాలు చేసేవారు స్వర్ణాంధ్ర చరిత్రను లిఖించలేరు
- నరసరావుపేటలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో డిజిటల్ మహానాడు మహోత్సవం



**నరసరావుపేట మే 27 (మనసులో మాట):**

తెలుగుదేశం పార్టీ ప్రతి అడుగు ఒక సంచలనమని, దేశంలో విజన్ పాలిటిక్స్‌కు నాంది పలికింది టీడీపీయేనని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. బుధవారం నుంచి రెండు రోజుల పాటు వర్చువల్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా 1,875 క్లస్టర్ల వేదికగా నిర్వహిస్తున్న 'టీడీపీ మహానాడు' పండుగ వాతావరణంలో ఘనంగా ప్రారంభమైంది. నరసరావుపేట నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు నేతృత్వంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ల వద్ద డిజిటల్ స్క్రీన్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలతో మహానాడు వేదికలు జనసందోహంగా మారాయి. లక్షలాది మంది కేడర్ ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన ప్రారంభోపన్యాసం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. తన ప్రసంగంలో ప్రతిపక్ష వైసీపీపై సీఎం చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రక్తాభిషేకాలు చేసేవారు స్వర్ణాంధ్ర చరిత్రను లిఖించలేరని మండిపడ్డారు. "పేదలకు కావలసింది సంక్షేమం, పథకాలు, గొడ్డలి వేట్లు కాదు. యువతకు కావలసింది ఉద్యోగాలు..గొడ్డలి పోట్లు కాదు. రాష్ట్రానికి కావలసింది శాంతి భద్రతలు,రక్త చరిత్ర కాదు" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. వైసీపీకి విషం కక్కడమే తప్ప విజన్ లేదని, వేట కొడవళ్ల నుంచి 'గొడ్డలి పార్టీ'గా మారడం వారి విధానమైతే.. ఐటీ నుంచి క్వాంటం టెక్నాలజీ దిశగా ఎదగడం మన విధానమని, 'బోత్ ఆర్ నాట్ సేమ్'అని స్పష్టం చేశారు. గతంలో మూడు రాజధానుల పేరుతో ప్రజలను గందరగోళానికి గురిచేసిన 'బ్లఫ్ బ్యాచ్, ఫేక్ న్యూస్ బ్యాచ్' ఇప్పుడు విజన్ గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నంబర్1 రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు ప్రకటించారు. ఇందుకోసం 'స్వర్ణాంధ్ర 2047' విజన్ డాక్యుమెంట్‌ను సిద్ధం చేస్తున్నామని, తలసరి ఆదాయం, మానవాభివృద్ధి సూచీలు, మౌలిక వసతుల కల్పనలో జాతీయ సగటు కంటే రెట్టింపు వృద్ధి సాధించడమే తమ ధ్యేయమన్నారు. రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా భారీ స్థాయిలో పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. గతంలో రాష్ట్రానికి ఐటీ రంగాన్ని పరిచయం చేసిన టీడీపీ, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీ, సరికొత్త ఆవిష్కరణల దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు. మహిళా పక్షపాతిగా పేరున్న టీడీపీ, రాబోయే రోజుల్లో పార్టీలోనూ, పాలనలోనూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తుందని చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. స్థానిక సంస్థల నుంచి అసెంబ్లీ వరకు మహిళలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు కొనసాగిస్తామని, 'ఆడబిడ్డ నిధి' కింద ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని మరింత విస్తరించడంతో పాటు, 'దివ్యాంగ శక్తి' పేరిట దివ్యాంగ మహిళలకు కూడా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ 'అన్నదాత సుఖీభవ' పథకం కింద రైతులకు ఏడాదికి రూ.14,000 ఆర్థిక సాయం అందిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే, జూన్ 1 నుంచి కొత్త ఆక్వా రైతులకు యూనిట్‌కు రూ.1.50కే విద్యుత్ సరఫరా చేయనున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా రూ.63,000 కోట్లతో పెన్షన్ల పంపిణీ చేపట్టామని, ఇది ఒక రికార్డని పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తూ, ఆగస్టు 15 నుంచి "సంజీవని" డిజిటల్ హెల్త్ రికార్డులను అమల్లోకి తెస్తామని, యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పిస్తామని భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల దెబ్బతిన్న పోలవరం డయాఫ్రామ్ వాల్‌ను రూ.1,000 కోట్లతో తిరిగి నిర్మించామని, పుష్కరాల కంటే ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని చంద్రబాబు తేల్చి చెప్పారు. హంద్రీనీవా ద్వారా కుప్పం వరకు, వెలిగొండ ఫేజ్ 1 పూర్తి చేసి మార్కాపురం సహా ఇతర ప్రాంతాలకు సాగునీరు అందించామన్నారు. రాష్ట్రంలో రూ.36,000 కోట్లతో 36 ప్రాధాన్యతా సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని, భూగర్భ జలాల పెంపు కోసం 'జలధార' పేరిట 100 రోజుల కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. స్థానిక ఎన్నికలపై సమరశంఖం త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కేడర్ అంతా సన్నద్ధం కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. "ఏ ఎన్నికలైనా గెలుపే ప్రధానం. ఎవరూ ఇగోలకు వెళ్లొద్దు. మిత్రపక్షాలతో పూర్తి సమన్వయంతో ముందుకు సాగాలి. 2024 ఎన్నికల సంచలన విజయం మళ్లీ పునరావృతం కావాలి. నాయకులను తయారు చేసే విశ్వవిద్యాలయం తెలుగుదేశం పార్టీ. కార్యకర్తలే పార్టీకి అసలు బలం, వారి సాధికారత కోసం నిరంతరం శ్రమిస్తా." ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ ముఖ్యమంత్రి తన ప్రసంగాన్ని ముగించారు.

**నరసరావుపేటలో పండుగ వాతావరణం-ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**

నరసరావుపేట నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన డిజిటల్ మహానాడు కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలు, అభిమానులు, మహిళలు భారీ సంఖ్యలో తరలివచ్చి సీఎం ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నారు. చంద్రబాబు ప్రసంగం ముగిసేవరకు చప్పట్లతో, నినాదాలతో క్లస్టర్ ప్రాంతం హోరెత్తిపోయింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన 'స్వర్ణాంధ్ర 2047' విజన్ రాష్ట్ర భవిష్యత్తును మార్చేయబోతోందన్నారు. సంక్షేమం, అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ సీఎం తీసుకుంటున్న నిర్ణయాలు చారిత్రాత్మకమన్నారు. అధినేత ఆదేశాల మేరకు నరసరావుపేట నియోజకవర్గంలో మిత్రపక్షాలతో కలిసి, ఇగోలకు తావులేకుండా రాబోయే స్థానిక ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా శ్రమిస్తామని, 2024 ఫలితాలను మళ్లీ రిపీట్ చేసి చంద్రబాబు నాయుడికి కానుకగా ఇస్తామని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.

## చిలకలూరిపేట మండలం దండముడి గ్రామంలో తీవ్ర విషాదం



**చిలకలూరిపేట రూరల్ మే 27 మనసులో మాట:**

ఎస్సీ కాలనీలో ఇద్దరు చిన్నారులు కౌశిక్(3) మరియు తరుణ్(10) పై పడిన సోలార్ ప్లేట్లు! మంగళవారం సాయంత్రం వీచిన ఈదురు గాలలకు ఎగిరిపడిన సోలార్ ప్లేట్లు.. చిన్నారులకు తీవ్ర గాయాలు.

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమా? లేక ఫిట్టింగ్ (డిజైన్) లోపమా? దండముడి గ్రామస్తుల ఆగ్రహం. నాసిరకం పనుల వల్లే ప్రమాదం జరిగిందంటూ విద్యుత్ శాఖపై మండిపడుతున్న బాధితుల కుటుంబ సభ్యులు. చిన్నారుల పరిస్థితిపై ఆందోళన.. తక్షణమే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్.

## బాపట్లలో నివురు గప్పిన నిప్పు

**బాపట్ల, మే 37 (మనసులోమాట):**



పట్టణంలోని అత్యంత రద్దీగా ఉండే పాత బస్టాండ్ ప్రాంతం ఇప్పుడు ప్రమాదకర స్థితికి చేరుకుంది. మసీదు షాపుల వద్ద నిబంధనలను అతిక్రమించి ఏర్పాటు చేసిన భారీ బ్యానర్లు, కటౌట్లు స్థానికులకు నిత్యం కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. గడిచిన కొద్ది రోజులుగా వీస్తున్న ఈదురు గాలులకు ఈ ఫ్లెక్సీలు చిరిగిపోయి, పక్కనే ఉన్న 11 KV విద్యుత్ తీగలకు ఆనుకుని ప్రమాదకరంగా ఊగుతున్నాయి.పాత బస్టాండ్ వద్ద నిత్యం వాహనాల రాకపోకలు, ప్రజల సంచారం అధికంగా ఉంటుంది. ప్రస్తుతం వర్షాకాలం ప్రభావంతో వాతావరణం మారుతుండటంతో, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు వణికిపోతున్నారు. ఒకవేళ గాలి తీవ్రతకు ఈ ఫ్లెక్సీలు పూర్తిగా విద్యుత్ తీగలపై పడితే, భారీ విద్యుత్ ప్రమాదం సంభవించడంతో పాటు, పట్టణంలో విద్యుత్ సరఫరా వ్యవస్థ పూర్తిగా దెబ్బతినే ఆస్కారం ఉంది. చిన్నపాటి అజాగ్రత్త ప్రాణాపాయానికి దారితీస్తుందని తెలిసి కూడా అధికారులు ప్రేక్షక పాత్ర పోషించడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో ఎక్కడ పడితే అక్కడ ఇష్టానుసారంగా భారీ కటౌట్లు ఏర్పాటు చేసేటప్పుడు, కనీసం కరెంటు తీగల భద్రతను కూడా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. విద్యుత్ లైన్లకు అతి సమీపంలో ఇటువంటి భారీ ఫ్లెక్సీలను అనుమతించడం ముమ్మాటికీ అధికారుల నిర్లక్ష్యమేనని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ మున్సిపల్ అధికారులు సమన్వయంతో స్పందించి, ఆ ప్రమాదకరమైన ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని బాపట్ల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పెను ప్రమాదం జరిగేలోపే అధికారులు మేల్కొని తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# రద్దీ ప్రాంతాల్లో మద్యం బాబుల ఆగడాలు

- చట్టాలకు భయంలేకుండా బహిరంగ మద్యం సేవనం..
- అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం



చీరాల రూరల్ మే 27: (మనసులో మాట) : బాపట్ల జిల్లా చీరాల పట్టణంలోని ప్రధాన రహదారులు, రద్దీ ప్రాంతాల్లో బహిరంగ మద్యం సేవనం పెరుగుతుండటంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మోహన్ సినిమా హాల్ సమీపంలోని అత్యంత రద్దీ ప్రాంతంలో ఓ వ్యక్తి రోడ్డుపై కూర్చొని బహిరంగంగా మద్యం సేవిస్తూ కనిపించడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ప్రజలు, మహిళలు, విద్యార్థులు నిత్యం రాకపోకలు సాగించే ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా దళిత బహుజన నాయకులు షేక్ జిలానీ మాట్లాడుతూ, ఇప్పటికే హద్దులు లేకుండా విచ్చలవిడిగా మద్యం సేవించడం, సమయపాలన పాటించకుండా మద్యం విక్రయాలు జరగడం వల్ల ఇటువంటి పరిస్థితులు నెలకొంటున్నాయని అన్నారు. చట్టాల పట్ల భయం లేకుండా కొందరు బహిరంగ ప్రదేశాల్లోనే మద్యం సేవిస్తూ "ఎవరు ఏమి చేయలేరు.. మీకు చేతనైనది చేసుకోండి" అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మద్యం విక్రయదారులు నిబంధనలు ఉల్లంఘిస్తూ సమయానికి మించి విక్రయాలు కొనసాగిస్తున్నప్పటికీ సంబంధిత ఆబ్కారీ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అలాగే బహిరంగ మద్యం సేవనానికి పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం వల్లే మరికొందరు కూడా అదే తరహాలో బరితెగించి వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం వెంటనే స్పందించి బహిరంగ మద్యం సేవనాన్ని అరికట్టడంతో పాటు నిబంధనలు ఉల్లంఘిస్తున్న మద్యం విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా పట్టణంలో శాంతి భద్రతలు కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు.

# సేవా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలి



**బాపట్ల మే27 (మనసులోమాట):** పేదవారికి తమ వంతు సహాయ సహకారాలు అందించి కష్టాలలో ఉన్న పేదలకు ధైర్యాన్ని నింపడమే ధ్యేయంగా ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ముందుకు వెళ్తుందని ఆర్గనైజేషన్ కార్యదర్శి బత్తుల సురేష్ అన్నారు.బాపట్ల పట్టణం ఉప్పరపాలెం శాంతి నగర్ కు చెందిన షేక్ ఖలేషా క్యాన్సర్ తో బాధ పడుతూ కుటుంబ పోషణకు ఆర్థికంగా ఇబ్బందులు పడటంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బాధితుడుకు బుధవారం ఆర్థికంగా సహాయం అందజేశారు.ఈ సందర్భంగా కార్యదర్శి బత్తుల సురేష్ మాట్లాడుతూ ఖలేషా వృత్తి రీత్యా టైలరింగ్ చేసుకుంటూ జీవిస్తారని క్యాన్సర్ వ్యాధి రావడంతో ఉన్న డబ్బులతో వైద్యం చేయించుకుంటు కుటంబ పోషణకు కుడా ఆర్థికంగా ఇబ్బందులు పడటంతో ఖలేషాకు ఆర్గనైజేషన్ ద్వారా సహాయం చేయాలని స్థానికులు కోరాడంతో తమ సభ్యుల దృష్టికి తీసుకువెళ్లి వారి ఆమోదంతో సహాయం చేశామన్నారు. దాతలు ముందుకు వచ్చి బాధితుడుకు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి ,బీమా కోటేశ్వరారావు,బొగ్గవరపు శివ, మద్దిబోయిన గోపి, పెదమల్లు శ్రీకాంత్,బండి శ్రీనివాసరావు,యలవల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి వేళల్లో అనధికారిక పవర్ కట్..?!

- పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు..
- సమాధానం ఇవ్వని బాపట్ల విద్యుత్ శాఖ అధికారులు



**బాపట్ల మే27 (మనసులోమాట):** పట్టణంలో గత కొన్ని రోజులుగా అర్ధరాత్రి 2 గంటల నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిద్రలేని రాత్రులు గడుపుతూ పిల్లలు, వృద్ధులు అల్లాడిపోతున్నారు. ఈ విషయమై విద్యుత్ శాఖ అధికారులకు పలుమార్లు ఫోన్ చేసినా స్పందన లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య ఎక్కడో మారుమూల ప్రాంతం అని అనుకుంటున్న విద్యుత్ శాఖ అధికారులు? ఇది బాపట్ల జిల్లా అని విద్యుత్ శాఖ అధికారులు మర్చిపోయారేమో అధికారులు అందుబాటులో ఉండడం లేదని, కనీసం కరెంట్ ఎందుకు పోతుందో, ఎప్పుడు వస్తుందో సమాచారం కూడా ఇవ్వడం లేదని పట్టణ ప్రజలు మండిపడుతున్నారు. "రాత్రిపూట దోమల బాధ, ఉక్కపోతతో నిద్రపట్టడం లేదు. ఫోన్ చేస్తే ఎవరూ ఎత్తరు. ఇదేం బాధ్యతారాహిత్యం?" అని బాపట్ల పట్టణ కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా అర్ధరాత్రి కరెంట్ కోతలను నిలిపివేయాలని, అధికారులు స్పందించి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ కరంట్ కష్టాల నుండి కాపాడాలని కలెక్టర్ వేడుకుంటున్న బాపట్ల వాసులు.

# ఆస్తి వివాదం ఇరువర్గాల మధ్య ఘర్షణ




**చీరాల రూరల్ మే 27: (మనసులో మాట):** చీరాల మండలం బోయినవారిపాలెం గ్రామంలోమంగళవారం రాత్రి ఆస్తి వివాదంలో చెలరేగిన ఘర్షణలో ఇరువర్గాలు దాడులకు తెగబడ్డాయి. ఒకే కుటుంబానికి చెందిన బోయిన నాగేశ్వరావు, సుబ్బాయమ్మ, జగదీష్, జంగిలి సురేష్ అనే వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. గత కొంత కాలంగా ఉన్న ఆస్తి వివాదాలు ఇటీవల పోలీసు కేసులు వరకు వెళ్లాయి. సమస్య పోలీసులు, గ్రామ పెద్దలు కలిసి పరిష్కారం చేయాలని నిర్ణయించిన ఈ క్రమంలో పదిమంది కర్రలు, రాడ్డులతో తమ ఇళ్లపైకి వచ్చి దాడులు చేశారని బాధితులు పోలీసుల పిర్యాదులో పేర్కొన్నారు.

# అనంతవరంలో ఉపాధి కార్మికుడు మృతి



**కొల్లూరు మే 27(మనసులో మాట):** ఉపాధి పని చేస్తూ ఉపాధి కార్మికుడు మృతి చెందిన సంఘటన కొల్లూరు మండలం అనంతవరంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... అనంతవరం గ్రామానికి చెందిన చిన్నం ఆనందరావు (50) ఉపాధి పనికి వెళ్లి పని ముగించుకుని తిరిగి వస్తూ పని ప్రదేశంలోనే ముందుకు పడి మృతి చెందాడన్నారు. సంఘటన స్థలానికి వైద్యులను తీసుకుని వచ్చి పరీక్షించగా మృతి చెందాడని ధృవీకరించారు. మృతుడికి భార్య ఒక కూతురు కుమారుడు ఉన్నారన్నారు. సంఘటన స్థలానికి ఎంపీడీవో స్పందన చేరుకుని ఎలా జరిగిందని తోటి కూలీలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పరంగా మృతుని కుటుంబానికి న్యాయం చేస్తామని ఎంపీడీఓ అన్నారు.

# బాపట్లలో దొంగల బీభత్సం



**బాపట్ల మే 27 (మనసులోమాట):** స్థానిక రైలుపేట ప్రాంతంలో దొంగలు రెచ్చిపోయారు. స్థానికుడు సయ్యద్ అన్వర్ పాషా కుటుంబ సభ్యులు పండుగ సందర్భంగా నరసరావుపేటలోని అత్తవారింటికి వెళ్లారు. బుధవారం ఉదయం స్కూల్లో పని ఉండటంతో కుమారుడితో కలిసి ఇంటికి వచ్చారు. అయితే ముందు తలుపు తెరుచుకోకపోవడంతో వెనుక వైపు వెళ్లి చూడగా తలుపు తెరిచి ఉండటం గమనించారు. అనుమానం వచ్చి లోపలికి వెళ్లి చూడగా బీరువాలు, కాబోర్డులు పగలగొట్టి ఉండగా... ఇంట్లో సామాను మొత్తం చెల్లాచెదురుగా పడివుంది. కొంత నగదు, ల్యాప్‌టాప్‌తో పాటు మరికొన్ని విలువైన వస్తువులు దొంగలు అపహరించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఘటనపై పోలీసులకు సమాచారం అందించగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిసింది. ఇటీవల బాపట్లలో వరుస చోరీ ఘటనలు చోటుచేసుకుంటుండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో పోలీస్ పహారా పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

# నరసరావుపేటలో ఘనంగా 'డిజిటల్ మహానాడు'



- **ఉత్సాహంగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**

**నరసరావుపేట మే 27 (మనసులో మాట):**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు నరసరావుపేట నియోజకవర్గంలో "డిజిటల్ మహానాడు" కార్యక్రమం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని క్లస్టర్ల వద్ద పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు జన్మదినం సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో అధికారికంగా ప్రారంభించిన ఎమ్మెల్యే, క్లస్టర్ల వద్ద ఏర్పాటు చేసిన తెరలపై మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం నుండి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరుగుతున్న మహానాడు ప్రత్యక్ష ప్రసారాన్ని నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద బాబు సమక్షంలో కార్యకర్తలు, నాయకులు పార్టీ సిద్ధాంతాల పట్ల ప్రతిజ్ఞ చేశారు. డిజిటల్ మహానాడు ద్వారా పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ముఖ్య నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి క్లిష్ట సమయంలో రాష్ట్రానికి ఆశాకిరణంగా నిలిచింది నాయకత్వమే

**నాదెండ్ల మే 27,మనసులోమాట:**

నాయకత్వానికి నిజమైన బలం కేవలం ప్రశంసల్లో కాదు...నిజాయితీగా చెప్పే కేడర్ ఫీడ్‌బ్యాక్‌లో ఉంటుంది...
(ఇక్కడ కెడర్ అంటే పక్క పార్టీ నుండి వచ్చి అధికారాన్ని అనుభవిస్తున్న వాడు కాదు .... పార్టీ ఆవిర్భావం లేదా కనీసం 201924 వరకు పార్టీ జెండానే తన అజెండా గా మార్చుకుని ముందుకు తీసుకువెళ్ళినవాడు)
నేలస్థాయి కార్యకర్తల భావనలు, ప్రజల సంతృప్తి, సాధారణ కుటుంబాల అభిప్రాయాలు —— ఇవే భవిష్యత్ విజయానికి అసలైన సూచికలు. ప్రస్తుతం ప్రభుత్వం తీసుకుంటున్న అభివృద్ధి కార్యక్రమాలు, విజన్, పెట్టుబడుల ఆకర్షణ అభినందనీయం. కానీ అదే సమయంలో పార్టీ కేడర్ లేదా ప్రజల్లో ఎక్కడైనా అసంతృప్తి పెరుగుతుంటే దాన్ని సమయానికి గుర్తించడం కూడా అంతే ముఖ్యము. ప్రతి క్లిష్ట సమయంలో కూడా రాష్ట్రానికి ఆశగా నిలిచింది నాయకత్వమే... రాష్ట్ర స్థాయిలో అయినా, కేంద్ర కూటమి స్థాయిలో అయినా, గ్లోబల్ విజన్ స్థాయిలో అయినా —— ప్రజలు ఎప్పుడూ ఆశతో చూసేది CBN గారినే. ఆ ఆశను మరింత బలపరిచే దిశగా నిజమైన ఫీడ్‌బ్యాక్, పారదర్శక పరిపాలన ముందుకు తీసుకెళ్తాయని నమ్మకం.... ఈ సందర్భంగా నిజమైన, నిఖార్సైన తెలుగుదేశం పార్టీ



కుటుంబ సభ్యులకు మహానాడు శుభాకాంక్షలు ....

**జోహార్ అన్న ఎన్టీఆర్**
**జై తెలుగుదేశం**
**జై చంద్రబాబు**
**జై తెలుగునాడు.**

# బీసీల డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తా - డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హామీ

- **52 శాతమున్న బీసీలు ప్రభుత్వాలను- పార్టీలను ఆశ్రయించడం శోచనీయం పవన్ కళ్యాణ్**

**మంగళగిరి మే 27( మనసులో మాట ):**



దేశ జనాభాలో 52 శాతమున్న వెనుకబడిన తరగతులకు చెందిన బీసీలకు మహాత్మా జ్యోతిబాపూలే ఆశించిన సామాజిక న్యాయం దక్కక పోవడం,అన్ని రంగాలలో ముఖ్యంగా రాజ్యాధికారంలో ప్రధాన భాగస్వామ్యం లేకపోవడం,ఇంకను ప్రభుత్వాలనుపార్టీలను తమ డిమాండ్ల సాధనకై ఆశ్రయించాల్సి రావడం శోచనీయమంటూ, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు నేతృత్వంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి 100 బీసీ కులాలకు పైగా చెందిన ముఖ్య నేతలు పవన్ కళ్యాణ్ కు బీసీల ప్రధాన డిమాండ్లపై మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా నిన్న రాత్రి రాజమండ్రి షెల్టాన్ హోటల్ లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమావేశంలో బీసీలనుద్దేశించి మాట్లాడుతూ ఆ మేరకు పవన్ కళ్యాణ్ తన ఆవేదనను వ్యక్తం చేశారు. ఈరోజు స్థానిక మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో నిన్న పవన్ కళ్యాణ్ తో జరిగిన ఆత్మీయ సమ్మేళనం విశేషాలను మీడియా సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా కేసన మీడియాతో మాట్లాడుతూ,తమ వినతి పత్రంలో పేర్కొన్న అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగిందని, తమ ప్రధాన డిమాండ్లైన బీసీల జనాభా దామాషా మేరకు చట్టసభలుమహిళా రిజర్వేషన్లు స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల అంశాలు వారికి వివరించామన్నారు. కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖతో పాటు,సబ్ ప్లాన్ మేరకు బడ్జెట్లో నిధులు కేటాయించి నోడల్ ఏజెన్సీల ద్వారా సక్రమంగా అమలు జరిపించేలా తోడ్పాటునందించాలని కోరామన్నారు. బీసీల రిజర్వేషన్ల పెంపుకు ప్రధాన అవరోధంగా ఉన్న మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదన్న సుప్రీంకోర్టు పరిమితిని రాజ్యాంగ సవరణ ద్వారా ఎత్తేపించి,రిజర్వేషన్ల పెంపుకు పార్లమెంటుచే ప్రత్యేక చట్టం చేయించి,రాజ్యాంగం షెడ్యూల్9 లో జేర్పించాలని కోరామన్నారు.

ఇంకా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ బీసీ బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ప్రమోషన్లలో రిజర్వేషన్లు కేటాయించాలని కోరామన్నారు. అలాగే రాష్ట్ర ఎన్డీఏ కూటమి సర్కారు ఎన్నికల వాగ్దానాలైన 33 శాతం చట్టసభల రిజర్వేషన్లు,34 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్లతో పాటు, బీసీలకు రక్షణ చట్టం,50 ఏళ్లు నిండిన బీసీలకు సామాజిక వృద్ధాప్య పెన్షన్లు చట్టబద్ధంగా వెంటనే అమలయ్యేలా తోడ్పడాలన్నామన్నారు. బీసీల అన్ని ప్రధాన డిమాండ్లపై జరిగిన చర్చలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందిస్తూ తనకు తెలిసి ఈ రాష్ట్రంలో బీసీల డిమాండ్ల సాధనకై గల్లీ నుండి ఢిల్లీ వరకు చిత్తశుద్ధి అంకిత భావాలతో కేసన శంకరరావు అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తూ వస్తున్నందుకు నా ప్రత్యేక ధన్యవాదాలన్నారు. ఇంకను ఓబీసీ వర్గానికి చెందిన ప్రధాని నరేంద్ర మోడీకి,బీసీలే వెన్నుముకగా ఉన్న టిడిపి అధినేత సీఎం చంద్రబాబు నాయుడు తో అన్ని అంశాలపై సుదీర్ఘంగా చర్చించి, బీసీల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నట్లు శంకరరావు తెలియజేశారు.ఇంకా ఈ ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర నాయకులు పంపన రామకృష్ణ,ఎన్ని శ్రీనివాస్, అందే జగదీష్, బాదుగున్నల శ్రీనివాస్,కోలా అశోక్, రాష్ట్ర యువజన అధ్యక్షులు పారేపల్లి మహేష్, రాష్ట్ర మహిళా గౌరవాధ్యక్షురాలు వావిలాల సరళా దేవి, ప్రొఫెసర్ డాక్టర్ మస్తానమ్మ,, ఉద్యోగ విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంసాని శ్రీనివాసరావు,విద్యుత్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు పోలాకి శ్రీనివాసరావు,సంఘ 26 జిల్లాల అధ్యక్షులతో పాటు పలువురు బీసీ నాయకులు పాల్గొని ప్రసంగించారు.

# నాదెండ్లలో విరిగిపడిన విద్యుత్ స్తంభాలు

- **10 గ్రామాల్లో అంధకారం, పునరుద్ధరణకు సిబ్బంది తీవ్ర శ్రమ,**

**నాదెండ్ల మే 27, మనసులోమాట:**

నాదెండ్ల మండలం,అవిశాయపాలెం కేంద్రీయ విద్యాలయం సమీపంలో రెండు విద్యుత్ స్తంభాలు విరిగిపడటంతో మెయిన్ లైన్ దెబ్బతిని 10 గ్రామాల్లో అంధకారం అలుముకుంది. దీనివల్ల ఎండుగుంపాలెం, ఇర్లపాడు, కనపర్తు, కేసనుపల్లి తదితర గ్రామాల్లో మంగళవారం రాత్రి నుంచి పవర్ కట్ కావడంతో జనం ఉక్కపోతతో ఇబ్బంది పడ్డారు. సమాచారం అందిన వెంటనే విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తమయ్యారు. పొలాల్లో స్తంభాలు పడిపోవడంతో రవాణా కష్టమైనప్పటికీ, ట్రాక్టర్ల సహాయంతో కొత్త స్తంభాలను ఘటనా స్థలానికి చేర్చి, సరఫరాను పునరుద్ధరించేందుకు యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టారు.





# తెలుగుదేశం పార్టీ మహానాడు - 2026 కు భారీ స్పందన

**నాదెండ్ల మే 27,మనసులోమాట:** సాతులూరు, నాదెండ్ల తెలుగుదేశం పార్టీ యొక్క ప్రతిష్టాత్మక ఉత్సవం అయిన మహానాడు 2026 కార్యక్రమానికి నాదెండ్ల మండలంలో భారీ స్పందన లభించింది. 1983 నుండి మొదలైన మహానాడు కార్యక్రమం మధ్యలో కొన్ని సంవత్సరాలు మినహా నేటి వరకు నిరాఘాటంగా సాగుతూ వస్తుంది. ముందుగా అనుకున్న ప్రకారం ఎప్పటిలాగే మహానాడు 2026 కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించడానికి తెలుగు దేశం నిర్ణయం తీసుకుంది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఇంధన కొరత, ఆర్థిక ఒత్తిడి నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఇంధన పొదుపు, ఆర్థిక క్రమశిక్షణలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహానాడును తొలిసారి వర్చువల్ (virtual) విధానంలో నిర్వహించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రతి ఏటా మూడు రోజులు నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని ఎండల తీవ్రత, ఇతరత్రా కారణాలతో రెండు రోజులు జరపాలని తీర్మానించారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం రెండు తెలుగు రాష్ట్రాలతో పాటుగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వారి వారి ప్రదేశాల నుండే ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఇందుకోసం 1875 ప్రదేశాలను గుర్తించి అక్కడ అన్ని ఏర్పాట్లను చేశారు.



ఇందులో భాగంగా నాదెండ్ల మండలంలో సాతులూరు, నాదెండ్ల క్లస్టర్లను ఏర్పాటు చేసి అక్కడ నాయకులు, కార్యకర్తలు ఎటువంటి అసౌకర్యానికి గురి కాకుండా అన్ని ఏర్పాట్లను చేశారు. సాతులూరులోని టీటీడీ కల్యాణ మండపంలో, నాదెండ్లలోని డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు ముఖ ద్వారం వద్ద వేదికలను ఏర్పాటు చేసి మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగే మహానాడును తిలకించేందుకు ఎల్ఈడీ స్క్రీన్ లను ఏర్పాటు చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా కార్యక్రమానికి వచ్చిన వారికి మంచి నీరు, మజ్జిగ, ఓ ఆర్ ఎస్ ద్రావణాలతో సహా, సమృద్ధిగా ఆహారాన్ని అందుబాటులో ఉంచారు. ఏసి కూలర్లను వినియోగిస్తున్నారు. ఇదిలా ఉండగా సాతులూరు క్లస్టరు పరిధిలో సాతులూరు, చందవరం, ఎండుగుంపాలెం, బుక్కాపురం, కనపర్రు, అమీన్ సాహెబ్ పాలెం, అప్పాపురం, ఇర్లపాడు గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు హాజరయ్యేలా, నాదెండ్ల క్లస్టరు పరిధిలో నాదెండ్ల, తూబాడు, చిరుమామిళ్ళ, జంగాలపల్లి, సంకురాత్రిపాడు, గొరిజవోలు గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు హాజరయ్యేలా రూపకల్పన చేశారు. మండలంలో ఏర్పాటు అయిన రెండు క్లస్టర్లలో 100 కి 100 శాతం నాయకులు, కార్యకర్తలు హాజరు అయ్యారు. సాతులూరు, నాదెండ్లలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ హాజరుకాగా, నాదెండ్లలో పిఏసిఎస్ అధ్యక్షులు నల్లమోతు హరిబాబు హాజరయ్యారు. వీరితో పాటుగా ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరయ్యారు.

## గాలివాన బాధితులకు జనసేన లీగల్ సెల్ ఆర్థిక సహాయం

**నందిగామ మే 27 మనసులో మాట:** గత అర్ధరాత్రి అకస్మాత్తుగా వచ్చిన తీవ్రమైన గాలివాన కారణంగా రెండవ అంతస్తు మీద నిర్మించబడిన రేకుల షెడ్డు కూలి దానికి సంబంధించిన కొన్ని ఇనుప రాడ్లు కొన్ని ఇటుకలు పక్కనే సిమెంట్ రేకులతో నిర్మించబడి నివాసం ఉంటున్న రెండు ఇండ్లు పై పడి రేకులు పగిలి కూలిపోయినవి అదృష్ట శాస్తు ఇళ్లలో ఉన్న వారికి ఎటువంటి ప్రమాదం సంభవించలేదు సదరు విషయం తెలిసిన వెంటనే నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తంబళ్ళపల్లి రమాదేవి ఆదేశాల మేరకు లీగల్ సెల్ సీనియర్ న్యాయవాది దాసరి వెంకటరావు ఆధ్వర్యంలో దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించి కొంతమేరకు ఇల్లు మరమ్మత్తులు దోహద పడతాయనే ఉద్దేశంతో ఇండ్లు యజమానులైన జెట్టి వెంకటేశ్వరరావు మరియు అదే శ్రీనివాసరావు కి ఒక్కొక్కరికి మూడు వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరిగింది.సదరు ఇంటి యజమానులకు ఆర్థిక సహాయం చేసేందుకు స్థానిక ప్రభుత్వ యంత్రాంగం తగిన చర్యలు చేపట్టాలని జనసేన లీగల్ సెల్ న్యాయవాదులు విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దాసరి వెంకట్రావు చేపల శివరామకృష్ణ మొగిలిచర్ల లక్ష్మీకాంత్ తాతి రామకృష్ణ తాడేపల్లి కాంతారావు శెట్టి వెంకటేశ్వరరావు జెట్టి కృష్ణ పరిటాల ప్రదీప్ కుమార్ అప్పాజీ బూరుగమంగయ్య మార్కపుడి వీరయ్య తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య నేతృత్వంలో ఘనంగా మహానాడు

**నందిగామ మే 27 మనసులో మాట:** బాబు జగజీవన్ రామ్ బిల్డింగ్లో పార్టీ జెండా ఆవిష్కరణ, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు.. గాంధీ సెంటర్లో ఫోటో ఎగ్జిబిషన్ను వీక్షించిన తంగిరాల సౌమ్య .ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నాయకురాలు తంగిరాల సౌమ్య బుధవారం నందిగామ పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్లోని బాబు జగజీవన్ రామ్ బిల్డింగ్లో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ వర్చువల్ మహానాడు2026 కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య తెదేపా నేతలతో కలిసి తెలుగు దేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ వ్యవస్థాపకులు, కీర్తిశేషులు స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆ తర్వాత నందిగామ పట్టణం గాంధీ సెంటర్లో ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు వడ్డెల్లి సాంబశివరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నందమూరి తారకరామారావు ఫోటో ఎగ్జిబిషన్ను తంగిరాల సౌమ్య తెదేపా నేతలతో కలిసి వీక్షించారు.





## మాచర్ల లో ఘనంగా 'డిజిటల్ మహానాడు'



- **ఉత్సాహంగా పాల్గొన్న జూలకంటి బ్రహ్మానంద రెడ్డి**

**మాచర్ల మే 27 (మనసులో మాట):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు మాచర్ల నియోజకవర్గంలో "డిజిటల్ మహానాడు" కార్యక్రమం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. మాచర్లశాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని క్లస్టర్ల వద్ద పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు జన్మదినం సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో అధికారికంగా ప్రారంభించిన ఎమ్మెల్యే, క్లస్టర్ల వద్ద ఏర్పాటు చేసిన తెరలపై మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం నుండి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరుగుతున్న మహానాడు ప్రత్యక్ష ప్రసారాన్ని నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమక్షంలో కార్యకర్తలు, నాయకులు పార్టీ సిద్ధాంతాల పట్ల ప్రతిజ్ఞ చేశారు. డిజిటల్ మహానాడు ద్వారా పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ముఖ్య నాయకులు, ఎనుముల కేశవరెడ్డి .కజం సైదయ. దొడ్డ చందు మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జ్లు, యూనిట్ ఇన్చార్జ్లు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# ఒంగోలులో ఏం జరుగుతోంది..?

- చంద్రబాబుతో బాలినేని, రవిశంకర్తో కొత్త సమీకరణం
- కార్పోరేషన్, స్థానిక ఎన్నికల కోసం చంద్రబాబు వ్యూహాత్మక అడుగులు
- కాపు సామాజిక ఓటు బ్యాంకు లక్ష్యంగా వ్యూహం
- బాలినేనిని దర్శి సీటు ఇచ్చే ఆలోచలో కూటమి
- సరికొత్త మలుపులు తిరుగుతోన్న ప్రకాశం రాజకీయం




**మనసులో మాట అమరావతి బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో, ముఖ్యంగా ప్రకాశం జిల్లా ఒంగోలు పరిణామాలు తీవ్ర సంచలనం రేపుతునన్నాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి జనసేనలో చేరిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి ఇటీవల సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.జనసేన నేత బాలినేని పిలిచిన ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా రాజకీయ పరిణామాలను అడిగి తెలుసుకున్నట్లు సమాచారం అందుతోంది. కూటమి నేతలు కలిసి కట్టుగా ఉండాలని సూచించినట్లు సమాచారం. ఇప్పటికే ఒంగోలులో టిడిపి వర్సెస్ జనసేన అన్న విధంగా మారిందన్న విషయం తెలుసుకున్న చంద్రబాబు రానున్న కార్పోరేషన్, స్థానిక సంస్థల ఎన్నికలలో దెబ్బతినే అవకాశం ఉంది.కాగా, ఒంగోలు నియోజకవర్గంమే కాకుండా ప్రకాశం జిల్లాలో బలాబలాలను బేరీజు వేసిన బాబు జనసేన నేతలతో మాట్లాడుతున్నారు. ముందుగా బాలినేనితో మాట్లాడిన బాబు ఆ తరువాత వ్యాపార వేత్త హరిప్రసాద్ రవిశంకర్ను పిలిచి మాట్లాడినట్లుగా తెలుస్తోంది. జనసేన నేతలతో వరుస బేటీలు జరుగుతోన్న తరుణంలో టిడిపి నేతలలో అంతర్మధనం మొదలైంది. రానున్న రోజులలో ప్రకాశం రాజకీయం కీలక మలుపులు తిరగబోతోందన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది.

**చంద్రబాబుతో బాలినేని భేటీ,తెరపైకి రవిశంకర్:**

జనసేన పార్టీలో చేరిన తర్వాత మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి తొలిసారిగా సీఎం చంద్రబాబు నాయుడుతో సచివాలయంలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.ఒంగోలు జిల్లాలో జరుగుతోన్న పరిణామాలపై దృష్టి పెట్టిన చంద్రబాబు జనసేనలో కీలక నేతలుగా భావిస్తున్న బాలినేని శ్రీనివాసరెడ్డి, ప్రముఖ వ్యాపార వేత్త రవిశంకర్తో చంద్రబాబు బేటీ అయ్యారు. ఈ సమావేశంలో కీలక నేత రవిశంకర్ (హరిప్రసాద్ రవిశంకర్ లేదా స్థానిక నేతలు) ప్రస్తావన, ఒంగోలు కార్పొరేషన్ పరిధిలోని కూటమి సమన్వయంపై ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కూటమి బలోపేతం, ప్రకాశం జిల్లాలో భవిష్యత్ రాజకీయ వ్యూహాలపై వీరి మధ్య సుదీర్ఘ చర్చలు జరిగాయి.

**ఒంగోలు కార్పొరేషన్, స్థానిక సంస్థల ఎన్నికలపై:**

త్వరలో రాబోయే ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, స్థానిక సంస్థల ఎన్నికలను బాలినేని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఒంగోలు కార్పోరేషన్ జనసేనకు దక్కేలా పావులు కదుపుతున్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన అధిక సీట్లు కైవశం చేసుకునేలా వ్యూహాత్మకంగా వెళున్నట్లు తెలుస్తోంది.

**జనసేనకు సీట్లు:**

ఒంగోలు కార్పొరేషన్లో జనసేన పార్టీ తరఫున గట్టి అభ్యర్థులను నిలబెట్టాలని, ఆ సీట్లను జనసేనకే కేటాయించేలా చూడాలని బాలినేని భావిస్తున్నారు. ఈవిషయంపై చంద్రబాబుతో మాట్లాడినట్లు సమాచారం అందుతోంది.అదే విధంగా పవన్ కళ్యాన్కు విజ్ఞప్తి చేసి చంద్రబాబుతో మాట్లాడి ఒంగోలు కార్పోరేషన్ సీటును జనసేనకు కేటాయించాలే ఒప్పించాలని కోరనున్నారు.

**వార్డుల గుర్తింపు**: జనసేన బలంగా ఉన్న వార్డులు, డివిజన్లను గుర్తించి, నివేదికను అధిష్ఠానానికి పంపేందుకు ఆయన గ్రౌండ్ వర్క్ ప్రారంభించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి అభ్యర్థుల ఎంపిక, సీట్ల సర్దుబాటుపై బాలినేని సీఎం చంద్రబాబుతో చర్చించినట్లు సమాచారం.

**చంద్రబాబు వ్యూహాత్మక రాజకీయం – బాలినేనికి 'దర్శి' రూట్?**

బాలినేని శ్రీనివాసరెడ్డి రాకతో ఒంగోలు టీడీపీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు వర్గంలో కొంత అసంతృప్తి నెలకొంది. దీంతో చంద్రబాబు నాయుడు ఒక వ్యూహాత్మక రాజకీయ ఎత్తుగడను తెరపైకి తెచ్చినట్లు ప్రచారం సాగుతోంది. బాలినేనిని ఆయన సొంత గడ్డ అయిన ఒంగోలు నుండి కాకుండా, కాపు మరియు రెడ్డి సామాజిక వర్గాలు బలంగా ఉన్న దర్శి నియోజకవర్గం నుండి భవిష్యత్తులో బరిలోకి దించేలా లైన్ క్లియర్ చేస్తున్నట్లు పొలిటికల్ టాక్ నడుస్తోంది.

**త్రిముఖ వ్యూహం:**

అటు ఒంగోలులో టీడీపీ పట్టు కోల్పోకుండా చూస్తూనే, ఇటు జనసేనలో బాలినేని ప్రాధాన్యతను కాపాడుతూ కూటమిలో ఎలాంటి ఘర్షణలు రాకుండా బాబు ఈ వ్యూహాన్ని రచిస్తున్నట్లు సమాచారం. కాపులను తమ వైపునకు తిప్పుకునే ఎత్తుగడప్రకాశం జిల్లా రాజకీయాల్లో కాపు సామాజిక వర్గం ఓట్లు అత్యంత కీలకం. జనసేన ద్వారా కాపు ఓటర్లను పూర్తిగా కూటమి వైపునకు తిప్పుకోవాలని అటు చంద్రబాబు, ఇటు బాలినేని భావిస్తున్నారు.దర్శి వంటి నియోజకవర్గాల్లో కాపు ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం కూడా బాలినేని అక్కడ ఫోకస్ పెట్టడానికి లేదా భవిష్యత్ ప్రణాళికలు రచించడానికి ప్రధాన కారణం అని విశ్లేషకులు భావిస్తున్నారు.

**ఒంగోలు జనసేనలో అంతర్మధనం**

నేతల విభేదాలుబాలినేని ఎంట్రీ ఒంగోలు కూటమిలోనే కాకుండా స్వయంగా జనసేన పార్టీలోనూ తీవ్ర అంతర్మథనానికి, వర్గపోరుకు దారితీసింది. ఒంగోలు స్థానిక జనసేన నేత షేక్ రియాజ్ వర్గం బాలినేని రాకను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు సమాచారం. పవన్ కళ్యాణ్తో ఉన్న సాన్నిహిత్యాన్ని వాడుకుని టికెట్లు అమ్ముకుంటున్నారంటూ బాలినేని కుమారుడు ప్రణీత్ రెడ్డిపై జడా బాల నాగేంద్రం వంటి వారు తీవ్ర ఆరోపణలు చేయడం జిల్లా రాజకీయాల్లో దుమారం రేపింది.

**బాలినేని సీరియస్ వార్నింగ్:**

ఈ అంతర్గత విభేదాలపై స్పందించిన బాలినేని.. పార్టీలో గ్రూపు తగాదాలు ఉంటే కూటమి ఎమ్మెల్యేల వల్ల ఇబ్బందులు వస్తాయని, హద్దులు మీరితే ఊరుకునేది లేదని ఒంగోలు సమావేశంలో సొంత క్యాడర్కు గట్టి హెచ్చరికలు జారీ చేశారు.మొత్తానికి, ఒంగోలు కార్పొరేషన్ స్థానిక సంస్థల ఎన్నికల వేళ.. బాలినేని చంద్రబాబు భేటీ, జనసేనలోని అంతర్గత గ్రూపు రాజకీయం, కాపు ఓట్ల వేట మరియు చంద్రబాబు వ్యూహాత్మక ఎత్తుగడలు ప్రకాశం జిల్లా రాజకీయాలను అత్యంత ఆసక్తికరంగా మారాయి.

---

## వర్షం దాటికి కొప్ప కూలిన రేకుల షెడ్డు

**నాదెండ్ల మే 27,మనసులోమాట:**





పల్నాడు జిల్లా,నాదెండ్ల మండలం, సంక్రాంతి పాడు గ్రామంలో నిన్న రాత్రి కురిసిన ఈదురు గాలులు, వర్షం, దాటికి రోడ్లు, కాలువలు, మురికి నీటితో నిండి పోయినాయి, అంతేగాక గ్రామంలో తోట సీతారామరాజు, తన యొక్క రేకుల షెడ్డు,అందులో ట్రాక్టర్ బాడీ తో,సహా ఉన్నది, అయితే వాన, గాలి, పెద్ద ఎత్తున రావడంతో, తోట సీతారామరాజు షెడ్డు, అక్కడికక్కడే ట్రాక్టర్ పై కూలిపోయినది, దీనిలో భాగంగా ట్రాక్టర్ పై చిన్నచిన్న రిపేర్లు కలిగిన, పెద్ద నష్టం కాలేదు, రేకుల షెడ్ పూర్తిగా ధ్వంసం అయింది, దీనిలో ఆ సమయంలో మనుషులు ఎవరు లేకపోవడం వల్ల ప్రాణ నష్టం కలగలేదు.